మన ప్రజావాణి
manaprajavaani.net
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న మన ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
మన ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 212 బుధవారం, జూలై 30, 2025, పేజీలు -12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

## ఆ జిల్లాలో జరుగుతున్న అవినీతిపై

# నోరు మెదపని పని అధికారులు...?

- ప్రజావాణి వరుస కథనాలకు విశేష స్పందన...!
- ఆ 38 లక్షలు నొక్కిన రాజును ఉద్యోగం నుండి తొలగించిన అధికారులు..?
- ఇంతకీ.. ఆ కరుణాకర్ పై చర్యలేవి..?
- నాంపల్లి మాజీ ప్రిన్సిపాల్ పై చర్యలకు దిగకుండా వెనకడుగు ఎలా..?
- మర్రిగూడ మోడల్ స్కూల్ నిర్వాకంపై.. కొనసాగుతున్న విచారణ.. ?
- జాడలేని డిప్యూటీ డైరెక్టర్.. నల్లగొండ విద్యాశాఖ అధికారి..?
- అవినీతిపరుల గుండెల్లో... ప్రజావాణి ప్రకంపనలు..!
- తెలంగాణ వ్యాప్తంగా సిపిఎస్ నిధులు దుర్వినియోగం..?
- 2019 ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డీలు అసలు నొక్కిన ప్రబుద్ధులు ఎందరో..?

**స్టేట్ బ్యూరో మన ప్రజావాణి ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో సర్వ శిక్ష అభియాన్ లో అవినీతి మరకలు తెలిసిందే. ఈ మేరకు మన ప్రజావాణి స్టేట్ బ్యూరో ప్రతినిధి వీరభద్రం సేకరించిన సమాచారం మేరకు వరుస కథనాలు అందిస్తున్న సంగతి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రధానంగా అధికార యంత్రాంగానికి ప్రజా ప్రభుత్వానికి తెలిసిందే. ప్రభుత్వ జీతం తీసుకుంటూ విద్యా కుసుమాలు విరాజిల్లేటట్లు చేయాల్సిన ప్రిన్సిపల్స్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అండదండలతో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా కొండంత అండదండలతో విచ్చలవిడిగా అవినీతి ఆరోపణలు రాజ్యమేలుతున్న సంబంధిత అధికారులలో కదలిక లేకపోవడం విశేషం. తల్లిదండ్రుల తర్వాత సమాజానికి ఉపయోగపడే భావిభారత పౌరులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్ ఉన్నతాధికారుల అండదండలతో లక్షలాది రూపాయలు తెలంగాణ వ్యాప్తంగా నొక్కి నాటి ప్రభుత్వ హయాం నుండి ప్రజా ప్రభుత్వంలో కూడా అవినీతి అక్రమాలతో కొనసాగుతున్న గాని అవినీతి పై విచారణ చేశారు చర్యలు మాత్రం మరిచారు. పలుకుబడి పరపతి కాసులకు కక్కుర్తి పడి జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు తెలంగాణ వ్యాప్తంగా ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా నల్లగొండ జిల్లా చందంపేట డివిజన్లో డిండి నేరడుగొమ్ము ప్రాంతాలలో అవినీతి శివతాండవం చేస్తున్న నేపథ్యం. రుజువులు ఉన్నాయి. ఆరోపణలు నిజమని తెల్చారు. కానీ అవినీతి అలవాటు పడిన జిల్లా విద్యాధికారి అండదండలతో జిల్లా స్థాయిలో కీలక పాత్ర పోషించి రాష్ట్రస్థాయిలో తరపతి పలుకుబడి ఉపయోగించి కాపాడుతున్నట్లు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. 8 సంవత్సరాలు డిండి ప్రిన్సిపాల్ గా పనిచేసిన కరుణాకర్ అవినీతి అంతా ఇంతా కాదు. 8 సంవత్సరాల కాలంలో అడ్మిషన్ల కోసం ముక్కు పిండి మరి 5000 10000 8000 చొప్పున వసూలు చేసిన దౌర్భాగ్యమైన పరిస్థితి. ఈ వ్యవహారంపై డివిజనల్ జిల్లా రాష్ట్రస్థాయిలో ఫిర్యాదుల పరంపర తెలిసిందే అయినప్పటికీ అవినీతికి అలవాటు పడిన కాసులకు కక్కుర్తి పడిన అధికారులు కరుణాకర్ చర్యలపై నామమాత్రంగా వేటు వేశారు. కానీ నోట్ల కట్లకు అలవాటు పడిన అధికారులు సస్పెండ్ ఉత్తర్వులు రద్దుచేసి యధావిధిగా మర్రిగూడలో ఉద్యోగం ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోనట్లుగా వ్యవహరించి అప్రతిష్ట మూటకట్టుకొని లక్షలు దండుకున్న ఉదంతం నల్లగొండ జిల్లాలో జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల అవినీతి అండదండలు స్పష్టం చేస్తున్న నేపథ్యం. విద్యా కుసుమాలు వికసించే విధంగా విద్యా ప్రమాణాలు పాటించాల్సిన ప్రిన్సిపల్ లు ఉపాధ్యాయులు జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు అండదండలతో రెచ్చిపోయి లక్ష రూపాయలు కొల్లగొట్టి దారి మళ్లించి దోచుకున్న నేపథ్యం తెలిసిందే.. ఇక నాంపల్లి మోడల్ స్కూల్లో 2019 సెప్టెంబర్ నాటికి ఖాతాలో వడ్డీతో సహా జమ చేయాల్సి ఉండగా సదరు ప్రిన్సిపాల్ కవిత ఇష్టానుసారంగా వ్యవహరించి మన ప్రజావాణి స్టేట్ బ్యూరో ప్రతినిధి వీరభద్రం వివరణ కోలితే నిబంధనల ప్రకారం వ్యవహరించినట్లు అవునూ లేటుగా జమ చేశాను. వడ్డీతో సహా ఇదంతా జిల్లా విద్యాశాఖ అధికారికి డిప్యూటీ డైరెక్టర్ కు డైరెక్టర్ అందరికీ తెలిసిందే దీంట్లో కొత్త ఏముంది. అదేంటి మేడం ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2019 సెప్టెంబర్ నాటికి సిపిఎస్ ఎకౌంట్లో వడ్డీ అసలు జమ చేయాలి కదా కొత్తగా 2020లో అకౌంట్ ఓపెన్ చేయడం ఏంటి? 2023లో జమ చేయటం ఏమిటి అని ప్రశ్నించగా నీళ్లు నమిలారు.


తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 207 శుక్రవారం, జూలై 25, 2025, పేజీలు -12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

నల్లగొండ సర్వ శిక్ష అభియాన్ లో వెలుగు "చూస్తున్న"

అవినీతి "మరకలు" ఎన్నో..?

### మోడల్ స్కూల్లో రాజు పై వేటు.. ఉద్యోగం తొలగింపు..?

ముఖం చాటేస్తున్న జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు.. నల్లగొండ జిల్లా నేరేడు గొమ్మ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ గా పనిచేసిన రాజును మన ప్రజావాణి వార్త కథనాలకు స్పందనగా రాష్ట్రస్థాయి అధికారులు ఉద్యోగం నుండి తొలగించినట్లు సమాచారం అందింది. న్యాయపరమైన అంశాలు పరిశీలించి వేటు వేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయినప్పటికీ ఉద్యోగాన్ని తొలగించిన అధికారులు కొంత చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ ఉద్యోగం తొలగించారు సరే నొక్కిన డబ్బులు పై జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు మౌనం వహిస్తున్న నేపథ్యం. రికవరీ చేస్తారా చట్టపరంగా వ్యవహరించి చర్యలు తీసుకుంటారని నల్లగొండ జిల్లా విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మర్రిగూడ లో పనిచేసే ఉపాధ్యాయురాలు సబిత తనకు జిల్లా విద్యాశాఖ అధికారి బాగా తెలుసు అట పైగా వాళ్ళ ఇంటి పక్కనే మా ఇల్లు 10 ఎకరాల పొలం ఎప్పటినుంచో ఆర్థికంగా కలిగిన వాళ్ళం రాజకీయ అండదండలు ఉన్నాయంటూ నిత్యం డీఈఓ పేరు చెబుతూ ఆఫీస్ రూమ్ లో కాలక్షేపం చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నట్లు పైగా మర్రిగూడ మోడల్ స్కూల్ లో ఉన్న వాతావరణం ను చెడగొడుతూ ఉన్న వ్యవహారం జిల్లా రాష్ట్ర అధికారులకు తెలిసినప్పటికీ అదంతా మామూలే కదా అనే విధంగా అధికారులు వ్యవహరించడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక వదిలేస్తారు భవిష్యత్తులో తేడాల్సి ఉన్నది. కాగా మన ప్రజావాణి తెలుగు దినపత్రికలో నల్లగొండ జిల్లా సర్వ శిక్ష అభియాన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సంచలన కథనాలు అందించిన మన ప్రజావాణి దినపత్రిక యాజమాన్యానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.

**ఆ మోడల్ స్కూల్ లో అక్రమార్కులు జట్టు కట్టారా. ? నిజంగా మాజీ ఎంపీపీ ఫిర్యాదు పై విచారణ కొనసాగుతుందా.! రాజ్యమేలుతున్న అవినీతి శివతాండవం నిజమేనా..? రేపటి నాలుగో కథనంలో వేచి చూడండి...!.**

మన ప్రజావాణి
manaprajavaani.net
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
మన ప్రజావాణి సమగ్ర తెలుగు దిన పత్రిక మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
మన ప్రజావాణి సమగ్ర తెలుగు దిన పత్రిక మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 212 బుధవారం, జూలై 30, 2025, పేజీలు -12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



## కాలుష్య రహిత నగరంగా
# హైదరాబాద్

**25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు**
**పాతికేళ్ల అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలి**
**మెట్రో పనులను వేగవంతం చేయాలి**
**ఎంఏయూడి సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జూలై29: హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం మిగతాది 3లో...

## కాల్పుల విరమణలో మూడో దేశం
# జోక్యం లేదు



**ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ**
**ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం**
**సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి**
**కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు**
**ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం**
**సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు**
**హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు**
**ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం**

న్యూఢిల్లీ, జులై 29:'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో రెండో రోజు చర్చలు వాడీవేడీగా సాగాయి. ప్రతిపక్షం సంధించిన ప్రశ్నలకు ప్రధాన పక్షమైన మోడీ బృందం దీటు గా బదులిచ్చింది. మంగళవారం జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోడీ సహా హెూం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల అభ్యంతరాలను కొట్టిపారే శారు. సభ్యులందరి సమక్షంలో కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం లేదని మోడీ స్పష్టం చేశారు. ఆపరే షన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిందని ప్రధాని మిగతాది 3లో...



# పదండి ప్రజల్లోకి..

**స్థానిక ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే: మీనాక్షి నటరాజన్**

హైదరాబాద్,జూలై29:'స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని ..' ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు, మిగతాది 3లో...

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి
# ఊరట

**పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ**
**ఫిర్యాదుదారుకు కోర్టు నోటీసులు**



న్యూఢిల్లీ,జూలై29: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హై కోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీం కోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను మిగతాది 3లో...

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను
# ఆధునికరిస్తాం

**ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం**
**26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్**
**మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్**



నాగార్జునసాగర్,జూలై29: రాష్ట్రం లోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలా గే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల

# కాళేశ్వరం నివేదిక సిద్ధం

**సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన పిసి ఘోష్ కమిషన్**
**త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం**



హైదరాబాద్,జూలై29:కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వంకు ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొత్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసిన ట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి నివే దికను స్వీకరించి..ప్రభుత్వానికి మిగతాది 3లో...



## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

హైదరాబాద్,జూలై29: కేంద్ర ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతాది 3లో...

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని
# పోరాటాలు చేయాలి : కేసీఆర్



హైదరాబాద్,జూలై29: రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉదృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించ నున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ మిగతాది 3లో...

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై
# తీవ్ర వ్యతిరేకత..



**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి : కేటీఆర్**

రాజన్న సిరిసిల్ల,జూలై29: 20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టు కుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ మిగతాది 3లో...

## యూరియాపై ప్రభుత్వం
# తప్పుడు లెక్కలు

**లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది**
**ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి**
**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా**
**ఖమ్మం ఇక బిజెపి అడ్డా కాబతోంది**
**బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల**
**జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**



ఖమ్మం,జూలై29: తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేందప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. మిగతాది 3లో...

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.' దయచేసి దాడులు ఆపండి' అని పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓను వేడుకోవడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని సభకు మోడీ వివరించారు.భారత్, పాకిస్థాన్ యుద్ధం విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్ర లేదని ప్రధాని ధైర్యంగా చెప్పాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. మోడీకి దమ్ముంటే ట్రంప్ అబద్ధాలకోరు అని సభా వేదికగా చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత సవాల్‌ను స్వీకరించిన మోడీ తమకు యుద్ధం ఆపాలని ఏ దేశాధినేత చెప్పలేదని స్పష్టం చేశారు. అంతేకాదు ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనకు మూడు నాలుగు సార్లు కాల్ చేసి.. పాక్ భారీ దాడికి సిద్ధమవుతోందని హెచ్చరించారని మోదీ అంగీకరించారు. కానీ, తాను మాత్రం మేము పాక్‌కు దీటుగా బదులిస్తామని ఆయనతో చెప్పినట్టు ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.**ఆ పార్టీ కారణంగానే..**ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచం మద్దతు తమకు లభించిందని, కానీ కాంగ్రెస్ మద్దతు లభిచండం లేదని మోడీ అన్నారు. అంతేకాదు ఆ పార్టీ కారణంగానే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కోల్పోయామని ఆయన విమర్శించారు. పీఓకే ఒక్కటే కాదు సింధు జలాల ఒప్పందం కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, మాజీ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్‌కు డ్యాంలు కట్టుకునేందుకు డబ్బులు కూడా పంపారని మోడీ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి వ్యవస్థను పటిష్టం చేశామని ప్రధాని సభికులకు తెలియజేశారు.ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి భారత్ మూడు విషయాల్ని చాలా స్పష్టంగా అర్థమయ్యేలా చేసిందని మోడీ అన్నారు. ఒకవేళ భారత్‌పై ఉగ్రదాడికి పాల్పడితే.. మేము మాదైన స్టయిల్లో.. సమయం చూసుకొని బదులిస్తాం. మా వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని పాక్ చేసే బ్లాక్ మెయిల్స్‌కు మేము వెరవం. ఇక మూడోది.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాన్ని.. ఉగ్రవాదులను మేము వేర్వేరుగా చూడము అని మోదీ పేర్కొన్నారు.

## పదండి ప్రజల్లోకి..

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులూ హాజరయ్యారు. అయితే ఆమె జిల్లాల వారీగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు పిసిసి అధ్యక్షుడుఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు.

## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త చైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేశారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్ గా ఏకే ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త చైర్మన్ గా నియమించింది. తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంపై కొత్త చైర్మన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్యపెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది ఒక్కో

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు- ఆయన తరఫు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు, అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## కాళేశ్వరం నివేదిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిధులు విడుదల చేసినట్లు- పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. విచారణ సందర్భంగా ఐఏఎస్ అధికారులు చెప్పిన అంశాలపై ప్రత్యేక ప్రస్తావన చేసింది. ఐఏఎస్, ఇంజనీర్లకు సమన్వయ లోపం ఉన్నట్లు- కమిషన్ గుర్తించింది. నాటి ప్రభుత్వ పెద్దలు నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు చేయడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా పోయింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండానే డిజైన్ల మార్పు చేసినట్లు- గుర్తించారు. డీపీఆర్ మార్పులు, మొదట్లో చెప్పిన డీపీఆర్, తర్వాత డీపీఆర్లో మార్పులు, నిధుల సేకరణ ఎలా జరిగిందో వివరించే అవకాశం ఉంది. హైలెవల్ కమిటీ- అనుమతి లేకుండానే బడ్జెట్ రిలీజ్ గుర్తించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలను వేరువేరుగా పొందుపర్చింది. అధికారుల తప్పిందం అంశాలపై లీగల్ అంశాలతో సిఫార్సు చేసింది. బహిరంగ విచారణ సందర్భంగా సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో అంశాలను చేర్చింది. గతేడాది జూన్ నుంచి జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రత్యక్ష విచారణ చేపట్టింది. వందల అఫిడవిట్లు-, బహిరంగ విచారణలు, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికలు, విజిలెన్స్, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గత ప్రభుత్వం ఆమోదించిన మంత్రి మండలి మినిట్స్, ప్రభుత్వం సమర్పించిన వేల పేజీల సమాచారాన్ని కమిషన్ పూర్తిగా పరిశీలించింది. అన్నింటి నుంచి కీలక ఆధారాలను కమిషన్ సేకరించింది. మూడు బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటికి సంబంధించిన ఆధారాలతో నివేదికను సిద్ధం చేసిందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లు కమిషన్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు.సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. 'మొన్న బండి సంజయ్ చెప్పాడు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా

## మానవత్వం చాటుకున్న రాహుల్

**న్యూఢిల్లీ, జులై 29:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 22 మంది పిల్లలను దత్తత తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. దాడిలో 26 మంది టూరిస్టులు చనిపోయారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.



బుధవారం, జూలై 30, 2025 | మన ప్రజావాణి సమగ్ర తెలుగు దిన పత్రిక | 4

# మంథని మండలంలో పర్యటించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్

- బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేసుకోవాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని మన ప్రజావాణి జూలై 29 :**మంథని మండలంలోనీ అన్ని గ్రామాలలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పర్యటించారు అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఆస్పత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారి చేశారు. గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గద్దలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏఎంసీ ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్సీడీ స్క్రీనింగ్, ఎక్స్రే, టిబి, ముక్తు భారత్, ఆరోగ్య మహిళా తదితర వాటిపై ఆరా తీశారు. ఓ పీ సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో శశికళ,మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ ఈ పి ఆర్ అనుదీప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోవ తరగతిపేద విద్యార్థులకు బండి సంజయ్ భరోసా సైకిలను పంపిణీ చేసిన

- బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి



**జమ్మికుంట జూలై 29 (ప్రజావాణి):** జమ్మికుంటమండలంలోనివావిలాల గ్రామంలో ప్రాథమిక ఉన్నంత పాఠశాలలోకరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమంలో భాగంగానే ఈరోజు వావిలాల జెడ్ పి హెచ్ ఎస్.పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు 'మోడీ కానుక'గా సైకిలను పంపిణీ చేసిన జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్ఫూర్తితో, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్న నవ భారతంలో విద్యార్థుల భవిష్యత్తుకు దూరం అనేది విద్యకు అడ్డుకాకూడదని, పాఠశాలల్లో సదుద్దేశంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20వేల సైకిళ్ల పంపిణీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారని తెలిపారుఅలాగే ఇతర తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగ్, వాటర్ బాటిల్, పుస్తకాలు అందివ్వాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పేదరికం వల్ల చదువుకు దూరమయ్యే వేల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ ప్రయత్నాలు భరోసానిస్తాయని నాయకులు ఆశించారు. ఈ కార్యక్రమంలో వీరగోని రాజన్న, మేడిపల్లి సమ్మయ్య ,కొండ హరీష్, రాగల మహేష్, బాసాని సత్యం, తుడి గణేష్, రుద్రవరం శివానంద చారి తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ మచ్చ నాగయ్యకు విప్లవ జోహార్లు...

- రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు



**పలాస,ప్రజావాణి ప్రతినిధి :**విద్యార్థి నాయకుడు కామ్రేడ్ మచ్చ నాగయ్యకు విప్లవ జోహార్లు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్నాకుల .వీరాంజనేయులు విప్లవ జోహార్లు అర్పించారు..1970 వ దశకంలో PDSU (విజృంభణ)విద్యార్థి నాయకుడిగా విప్లవ జీవితం ప్రారంభించిన కామ్రేడ్ మచ్చ నాగయ్య నిఖార్సయిన విప్లవ కారుడిగా నీతి,నిజాయితలతో అమలాపురంలో అసువులు బాసాడు.ఆ కామ్రేడ్ కు ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం వినమ్రంగా విప్లవ జోహార్లర్పిస్తుంది. గోదావరిలోయ విప్లవోద్యమంలో సంబవించిన అనేక చీలిక పేలికల్లో సెంటిమెంటల్ గా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రాజకీయాలతో కొనసాగుతూ వచ్చాడు.బూర్జువా జీవితాన్ని, వ్యక్తిగత రాగ-ద్వేషాలను ఏనాడు దరికి చేరనీయకుండా ఎర్ర జెండానే నమ్ముకుని బతికాడు.జీవితం-మరణం రెండు కూడా ఆయన దృష్టిలో సాదరణంశాలుగానే కొనసాగాడు.అందుకే కామ్రేడ్ నాగయ్య నిరాబండర విప్లవ జీవితాన్ని ఎత్తిపడుతు ఆయన ఆదర్శాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళియని ప్రజలకు పిలుపునిచ్చారు.

# గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాలు...

- శోభాయమానంగా స్వర్ణగిరీశున్నీ నిత్య కళ్యాణోత్సవం.
- స్వర్ణగిరి పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ.





**యాదాద్రి భువన గిరి జిల్లా జూలై / 29 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళ వారం రోజు గరుడ పంచమిని పురస్కరిం చుకొని గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 లకు స్వామి వారికి మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరు వీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. సాయంత్రం 7:30 లకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కరపత్రం ఆవిష్కరణ
- ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూ.ఎస్. పీ.సీ నాయకులు కోరారు





**జమ్మికుంట జులై 29 (ప్రజావాణి):** జమ్మికుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలబాలురుఆవరణంలోవిద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం కోసం ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీయూ.ఎస్. పీ.సీ నాయకులు కోరారుజమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ నాయకులు మాట్లాడుతూఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పీసీఆధ్వర్యంలో ఆగస్టు 1న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బది లీలు,పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని,సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలనిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యు ఎస్ పి ఎస్ భాగస్వామ్య సంఘాల వివిధ బాధ్యులు ఆవాల నరహరి డి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మర్రి అవినాష్ టి పి టి ఎఫ్.కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిగూటితిరుపతి టి పి టి ఎఫ్.కరీంనగర్ జిల్లా కార్యదర్శి )వేణుమాధవ్, రాజేందర్, సదానందం, చంద్ర శేఖర్, వనజ యేసుమణి, స్వామి, సంపత్,తదితరులు పాల్గిన్నారు.పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం విధానం

- విద్యార్థులకు లాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, 5 లక్షల విద్యా భరోసా కార్డు లు ఎప్పుడిస్తారు
- ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలి
- ప్రైవేట్ విద్యా సంస్థలకు చట్టాలు, ప్రభుత్వ జీవో లు వర్తించవా
- ఫీజురియంబర్స్మెంట్.గురుకులాల అద్దె బకాయిలు తక్షణమే చెల్లించాలి
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్



**జమ్మికుంట జులై 29 (ప్రజావాణి):**ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల పేరిట లక్షల రూపాయలు దోచుకుంటుంటే ప్రభుత్వం మరియు ప్రభుత్వం యంత్రాంగం నిద్రమత్తులో ఉందని మండిపడ్డారు ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యా సంవత్సరం పూర్తి అయిన ప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో అనేక కళాశాలలో ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల హామీలు ఇచ్చిన ఐదు లక్షల విద్యా భరోసా కార్డు మరియు ఎలక్ట్రిక్ స్కూటర్ల లాప్ టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నిం చారు గురుకులాల అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు చూస్తుంటే చాలా బాధగా ఉందని హుజురాబాద్ పట్టణంలో ఉన్న గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే గురుకులాలలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలానికి ఒక ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మిస్తాం అని ఇచ్చిన హామీ ప్రకారం ఒక్క స్కూలు కూడా నిర్మించలేదని ప్రజా ప్రభుత్వం అని చెప్పి పబ్బం గడుపుకుంటుంది తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తక్షణమే విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్ నవీన్ సందీప్ రాజు రాజశేఖర్ అనిల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపునిండా పెట్టాలి....

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.
- విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించిన కలెక్టర్.





**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాన భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈరోజు పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని , వారందరికీ సరిపోను భోజనం వంట చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి...

- ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ.
- వైద్యులను , సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని , ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ.హెచ్.సీ ని సందర్శించి ఓపీ , రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్ , ఇన్ పేషంట్ వార్డు , వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు , విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు , వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిలా కలెకర్ తేజస్ నంద లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా చిలుకూరు జూలై 29 (మన ప్రజావాణి) :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలో కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజర్,మందుల రికార్డులు తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రానకి వచ్చిన ప్రజలకు అందుతున్న సేవలు ఏలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు , తరువాత మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పరీశిలించారు.చిన్నారులకు మోనూ ప్రకారం భోజనం, పౌష్టికాహారం అందించాలని తెలిపి,పిల్లలతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుభాష్ లక్ష్మి నారాయణ్,యస్వీ వినోద్,ఎల్టీ భగత్ చంద్ర ,యంఎల్ హెచ్ ఓ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ టీచర్, సిబ్బంది ,స్థానిక అధికారులు పాల్గొన్నారు.





# ఉత్తమ పాఠశాలగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎంపిక...

- ఉపాధ్యాయులను సన్మానించిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీ ఎం శ్రీ పథకంలో భాగంగా ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల ఉత్తమ పాఠశాలగా జిల్లా మొత్తంలో ఒకే పాఠశాల ఎంపికైన సందర్భంగా అభినందన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మొత్తంలోనే ఒకే పాఠశాల ఎంపికైన శుభ సందర్భంగా పాఠశాల




ఉపాధ్యాయులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అభినందనలు తెలిపి శాలివాలతో సన్మానించారు. ఈ




కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో పోలీసు అధికారుల విధులకు ఆటంకం పరుస్తూ, అర్ధరాత్రి ఆత్మహత్య యత్నం చేసుకోబోయే వ్యక్తి పై కేసు నమోదు

**నల్గొండ జిల్లా ప్రతినిధి, జూలై 29 (మన ప్రజావాణి):** తేదీ 28.07.2025 రోజు రాత్రి సుమారు 11.00 గంటల సమయములో నల్గొండ పట్టణ నివాసి అయిన రావిళ్ల నర్సింహా తండ్రి తిరుపతయ్య, వ. 40 సం.లు, కులము కమ్మ అను అతడు త్రాగిన మత్తులో మోటార్ సైకల్ నడుపుకుంటా వెల్లుచుండగా, రాత్రి విధులలో ఉన్న జె. సైదులు ఎస్ ఐ డి వి కె రోడ్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా, నర్సింహా కు 155 మి. గ్రా/100 మి.లీ.ఆల్కహాల్ రీడింగ్ వచ్చినది. అది దృష్టిలో పెట్టుకొని, సదరు రావిళ్ల నర్సింహా పోలీసు వారి విధులను నిరోదించు (ఆటంక పరచాలనే) ఉద్దేశ్యముతో,తన శరీరముపై ఎక్కడో పెట్రోల్ పోసుకొని రాత్రి సుమారు 11: 30 గంటలకు నల్గొండ 1 టౌన్ పోలీసు స్టేషన్ మెయిన్ గేట్ లో నుండి లోపలికి వస్తుండగా, అక్కడే పార్కింగ్ స్థలంలో ఉన్న హెూంగార్డ్ ప్రవీణ్, ఎవరు నువ్వు, ఏమైంది, అని అడుగుతూ




అతని దగ్గరికి వెళ్తుండగా, తన పైనే డ్రంకెన్ డ్రైవ్ కేసు వేస్తారా అంటూ, ముందుగానే తన వెంట తెచ్చుకున్న లైటర్ తో తనకి తాను కాల్చుకునేందుకు ప్రయత్నిస్తుండగా, అది గమనించిన ప్రవీణ్ ఆపడానికి వెళ్ళగా, కాల్చుకునే క్రమంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో, వెంటనే విధులలో ఉన్న అంజత్ కానిస్టేబుల్ బెడ్ షీట్ కప్పి మంటలు ఆర్పి, అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే అతని ప్రాణాలు కాపాడాలని, చికిత్స గురించి ఆసుపత్రి కి తరలించడము జరిగింది. ఈ క్రమంలో ప్రాణాల కి తెగించి అతనిని కాపాడటానికి ప్రయత్నించిన హెూంగార్డ్ ప్రవీణ్ చేతులకి గాయాలయ్యాయి. ఈ విషయములో పోలీస్ అధికారుల విధులని నిరోధిస్తూ, అర్ధరాత్రి తాగిన మైకం లో ఆత్మహత్య యత్నం చేసిన రావిళ్ల నర్సింహా పై కేసు నమోదు చేసి విచారణ జరుపుచున్నట్లు నల్గొండ 1 వ పట్టణ ఇన్స్ పెక్టర్ ఎ. రాజ శేఖర్ రెడ్డి తెలిపారు.

# మేడిపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన తుంగతుర్తి రవి

- విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి...
- హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం,మెస్ చార్జీల పెంపు హర్షనీయం..

**మేడిపల్లి జూలై 29(మన ప్రజావాణి)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను,నిత్యం పెడుతున్న ఆహార పట్టికను,తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ, నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు.మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని,పాఠశాల ప్రిన్సిపాల్ సీసీ







కెమెరాలు ఏర్పాటు ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్,వాటర్ ట్యాప్స్,శానిటేషన్,ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి,ప్రణయ్, నాగరాజు,శ్రీకాంత్, ఉపేందర్,సాయి,అజయ్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ డ్యాం 26 గేట్లు ఓపెన్ చేసిన మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్గొండ జిల్లా ప్రతినిధి, జులై 29 (మన ప్రజావాణి):** వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి పంచవర్ష ప్రణాళిక లోనే తొలి ప్రధాని నవ భారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయా లకు అంకురార్పణ చేశారని, నెహ్రూ వేసిన పునాది ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర ప్రధాయ ని గా మారిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా ప్రారంభమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు అని వివరిం చారు. మంగళవారం ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట ఖరీఫ్, రబీ సీజన్ లతో పాటు ప్రస్తుత ఖరీఫ్ కు సమృద్ధిగా కృష్ణా జలాశయాలు నిండు కుండల్లా ఉన్నాయన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, నిర్దిష్ట షెడ్యూల్ కు ముందే ఎడమ కాలువ ద్వారా మూడు వేల క్యూసెక్కుల నీటిని విడు ద ల చేసి రైతాంగానికి ప్రభుత్వం బాసటగా నిలిచిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కుల నేతృత్వంలో రాష్ట్రంలో ధాన్యం దిగు బడి రికార్డు సృష్టించిందని వివరిం చారు. సమిష్టి నిర్ణయాలతో పోయిన సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని, ఇది యావత్



భారతదేశము లోనే అరుదైన రికార్డ్ సృష్టించిందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు విస్తీర్ణం 22.12 లక్షల ఎకరాలు కాగా తొలి ప్రధాని నెహ్రూ తో పిలువ బడుతున్న కుడి కాలువ ఆయకట్టు 11. 74 లక్షల ఎకరాల ని, మలి ప్రధాని దివంగత లాల్ బహుదూర్ శాస్త్రి పేరుతో పిలువబడుతున్న ఎడమ కాలువ విస్తీర్ణం 10.38 లక్షల ఎకరా లని చెప్పారు. అందులో తెలంగాణా భూభాగంలో 6.30 లక్షల ఎకరాలకు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో 4.08 లక్షల ఎకరాల కు సాగునీటి తో పాటు త్రాగు నీరు అందిస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు అంటూ కితాబునిచ్చారు. జిల్లాల వా రిగా చూస్తే నల్లగొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యపేట జిల్లా లో 2.30 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాకు 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.1955 డిసెంబర్ 10 న తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టు 1967 నాటికి స్పిల్ వే పను ల పూర్తి చేసుకుందని తెలిపారు. అదే సంవత్సరంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. 1974 నాటికి క్రస్ట్ గేట్లు పూర్తి చేసి పూర్తి స్థాయిలో నీటిని నిలువ చే యడం జరిగిందని, 2005 నాటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నామని, ఎడమ కాలువ పొడవు 180.75 కిలో మీటర్లు కాగా 21 వ బ్రాంచ్ కేనాల్ పొడవు 112.02 కిలో మీటర్లు అని, తెలంగాణా భూ బాగం లో 15,642 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని వివరించారు. అరుమార్లు శాసనసభ్యుడిగా ఒక మారు లోకసభ సభ్యుడి గా కృష్ణా పరివాహక ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించడం అదృష్టం గా భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతాంగం సమస్యలు తెలిసిన వాడి గా రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వ హయాంలో సమృద్ధిగా సాగు నీరు అందిస్తామన్నారు. 30 వేల క్యూసెక్కుల నీటి వినియోగంతో సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 7 యూనిట్స్ లలో 700 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, ఎడమ కాలువ నీటి వినియోగంతో 2 యూనిట్స్ లలో 60 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రామం అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎలక్షన్లో యువతి యువకులకు అవకాశం ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాచపల్లి సుమలత రాజ్ కుమార్

**జమ్మికుంట జూలై 29 (ప్రజావాణి ):** జమ్మికుంట మండల కేంద్రంలో బిజిగిరిషరీఫ్ గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీటం వేయాలని పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రాచపెల్లి సుమలత రాజ్ కుమార్ వ్యక్తం చేశారుకాంగ్రెస్ పార్టీ పది కాలాలపాటు ప్రజాసేయస్సుకు పని చేయాలంటే గ్రామాలలో యువతి యువ కులు కు అవకాశం ఇవ్వాలని కోరారుయువత హస్తం పార్టీలో బలపేతంగా ఉన్నట్టు మరే పార్టీలో లేదని కోరారుహుజురాబాద్ నియోజవర్గం పరిధిలో యువతి యువకులకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి పోటికి అవకాశం కల్పించాలని అన్నారు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలోరాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది అని వ్యక్తం చేశారుజమ్మికుంట మండల పరిధిలోని గ్రామాలు కాంగ్రెస్ పార్టీ



నాయకత్వంలో బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను యువతకు అవకాశం ఇవ్వాలని అన్నారుగత పాలకులు మాదిరిగా అనుభవాలు తెలియని నాయకులు అధికారంలోకి వస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో ఈ విషయాలన్నిటిని రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు గమనించి యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పోటీకి అవకాశం కల్పించాలని కోరారు పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువతకు ఉత్సాహంగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని రాచపల్లి సుమలత రాజకుమార్ అన్నారు.. గ్రామ ప్రజలు రానున్న స్థానిక ఎలక్షన్లో నాకు అవకాశం వస్తే నేను బిజిగిరిషరీఫ్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని గ్రామంలో ఏ సమస్య ఉన్న నా సమస్యగా ఆ సమస్యను నెరవేరుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాచపల్లి సుమలత రాజకుమార్ తెలిపారు..

## ముదిగొండ మండల పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఖమ్మం విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసా చారి ముదిగొండలో ఈరోజు రివ్యూ చేయడం జరిగింది





ఈ సందర్భంగా ముదిగొండ మండలంలోని ముదిగొండ,వలభి మరియు పమ్మి గ్రామాల్లో ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్తు లైన్స్ యొక్క మార్పిడి మరియు ఇంటి లైన్లు కొత్తగా విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేస్తున్న లైన్స్ యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు కలిసి పనులు వేగవంతం చేసి త్వరితగతిని పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ యస్ ఈ తో పాటు డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరావు ఎడిఇ శ్రీ బి రామకృష్ణ మరియు ముదిగొండ,పమ్మి ఏఇలు యం. శ్రీనివాస్ వి.నారాయణ,సిబ్బంది మరియు స్థానిక గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా చిలుకూరు ప్రతినిధి ..షేక్ మీరా.. జూలై 29 (మన ప్రజావాణి) :** జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మధ్యాహ్న భోజన సమయంలో చిలుకూరు ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేవరకు శ్రమించాలని, ప్రతి ఒక్కరూ గుర్తింపు తెచ్చుకోవాలని దానికనుగుణంగా కష్టపడి చదవాలని విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఏ కరుణాకర్ రెడ్డి పాఠశాలలో ఎంఎంబి కింద ఆగిపోయిన నాలుగు తరగతి గదులకు నిధులు కేటాయించి పూర్తి చేయించాలని కలెక్టర్ ని కోరగా వారు హామీ ఇచ్చారు .అదేవిధంగా ఎన్ఎంఎంఎస్ లో జిల్లా ఫస్ట్ ర్యాంక్, సెకండ్ ర్యాంక్ పోందిన బి.రవి,పి.చైత్ర ను కలెక్టర్ అభినందించారు. గ్రామంలోకి వెళ్ళినపుడు ప్రజలు హైస్కూల్ మీద మంచి నమ్మకం చూపించినారని ,ప్రైవేట్ పాఠశాలకు దిటుగా 260 మంది విద్యార్థులు ఉండటం చాలా సంతోష విషయమని కలెక్టర్ కోనియాడారు. కలెక్టర్ ప్రసంగంలో ఎమ్మార్వో ధృవ కుమార్, ఎంపిడివో గిరిబాబు , రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు రాజారావు, కోదండ రామయ్య,కేలాస.వెంకటేశ్వర్లు, ఎస్ కె .జానిమియా, అప్పారావు, జానకి రెడ్డి,శాంసన్, రేణుక,సజ్జన్ కుమార్,హామిదా బేగం, వేంకటేశ్వర్లు , సత్యం పాల్గొన్నారు.

# విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినోత్సవం

**కోరుట్ల,జులై 29 (ప్రజా వాణి):** కోరుట్ల పట్టణంలోని గడి బురుజు వద్ద గల విశ్వ శాంతి హై స్కూల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ బ్రహ్మన్న శంకర్ శర్మ మొక్కలు నాటారు అనంతరం విద్యార్థులు ర్యాలీగా వెళ్లి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకృతి ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సమతుల్యంగా ఉండి మంచి గాలి,నీరు అందాలంటే చెట్లను పెంచాలని విద్యార్థులందరు వారి ఇళ్ల వద్ద మొక్కలు పెంచాలని అదేవిదంగా మీ పొరుగు వారికి అవగాహన కల్పించి మొక్కలు పెంచేలా చూడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అని తెలిపారు.ఈ కార్యక్రమం లోవిద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్





**కోరుట్ల,జులై 29 (ప్రజావాణి):** ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఈరోజు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు.పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని చెప్పారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేయించారు.రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చరు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, జవాన్లు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారా అభివృద్ధి మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన జువ్వాడి నర్సింగ్ రావు

**కోరుట్ల, జులై 29(ప్రజావాణి)** కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారా అభివృద్ధి కొరకై మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మంగళవారం రోజున గుమ్లాపూర్ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మన రాష్ట్రా ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి,సంక్షేమమే, ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర సేవాసమితి 'సభ్యులు పాల్గొన్నారు.



బుధవారం,
జూలై 30, 2025

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



## దివ్యాంగుల చిన్నారులకు ఆట వస్తువులను అందజేసిన తహసిల్దార్



ముదిగొండ జులై 29 ( మన ప్రజావాణి) :ముదిగొండ మండల కేంద్రంలోని రాఘవాపురం ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్లోని దివ్యాంగ చిన్నారులకు ముదిగొండ తహసిల్దార్ సునీత ఎలిజబెత్ దివ్యాంగులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగు పిల్లలకు అందుబాటులో అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి శ్రమించి లక్ష్యాన్ని చేరాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కళ్యాణి, ప్రసన్నకుమార్ కార్యాలయ సిబ్బంది నాగుల్ మీరా, కర్ణ తదితరులు పాల్గొన్నారుద

## మండల అధ్యక్షులుగా ఎన్నికైన రాజు జాదవ్ కు మాజీ సర్పంచ్ కిషన్ పవర్ ఘనంగా సన్మానం....

మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి జూలై 29:కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షునిగా రాజు జాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నిక ఆయన సందర్భంగా సావర్గవ్ గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ పవర్ మంగళవారం రోజున వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజు జాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు బంజారా సేవ సంఘం కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బంజారా లకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన మాట్లాడడం జరిగింది.




## సి. నారాయణ రెడ్డి జయంతి వేడుకలు....

- తెలుగు సాహిత్య రత్నం సి నా రె...
- కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్..



సూర్యాపేట జిల్లా కోదాడ, జూలై 29/ మన ప్రజావాణి: మంగళ వారం పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు సి నారాయణ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భం గా. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతు. తెలుగు సాహిత్యానికి సీనారే చేసిన కృషిని కొనియాడినారు, సి. నారాయణ రెడ్డి ఫోటో కు పూలమాలంకరణతో ఘనంగా నివాళులర్పించారు. తెలుగు సాహిత్య రత్నం, అక్షర శిల్పి, జ్ఞానపీట్ అవార్డు గ్రహీత,కవి, రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి వేడుకలు నిర్వహిం చడం అభినందనీయమని తెలిపారు పాఠశాల తెలుగు డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి,ఎం. జానకి రామ్,ఎం, చిన్నప్ప మాట్లాడుతూ తెలుగువారి సాహిత్య ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన డాక్టర్ సి. నారాయణ రెడ్డి జీవిత విశేషాలు జూలై 29, 1931 తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ సిరిసిల్ల జిల్లాలో జననం, రచనలు, అవార్డులు, సాహిత్య సేవ ,సినిమా పాటల రచయిత,గురించి విద్యార్థులకు వివరించి చెప్పినారు.ఈ కార్యక్రమంలో పాఠశా ల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడు పట్టాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- జామ్లతండా పోడు సమస్య పరిష్కరిస్కారం కాకపోతే ఐటిడిఏ గుమ్మం తొక్కనున్న గిరిజన బిడ్డలు
- బానోత్ అనిల్ నాయక్ సిపిఐ పార్టీ సుజాతనగర్ మండల నాయకులు





భద్రాద్రి జిల్లా బ్యూరో జూలై 29, (మన ప్రజావాణి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, సింగభూపాలెం రెవిన్యూ విలేజ్ లో ఉన్నటువంటి జామ్లతండా, రాంపురం, కొత్తతండా, పాత తండా వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి దరఖాస్తుల సంఖ్య 160 కంపార్ట్మెంట్ నెంబర్ 21, 22, 23, 24, ఎన్ఎస్ కొత్తూరు, కరవారిగూడెం, చీమలపాడు ఈ బీటులలో సుమారు 300 ఎకరాల ఆర్ఓఎఫ్ఆర్ సర్వే కాని పోడు భూములు ఉన్నాయి. వీటిపై భద్రాచలం ఐటిడిఏలో ఈనెల 7 తారీఖు నాడు అన్ని రకాల సంబంధించిన డాక్యుమెంట్లు పొందిపరిచి ఐటిడిఏ పిఓ గారికి ఇవ్వడం జరిగింది. కాని ఈ విషయంపై ఐటిడిఏ అధికారులు జాప్యం చేస్తున్నారు. ఈ రైతుల పోడు భూముల సమస్యలపై ఇలాగే నిర్లక్ష్యం కొనసాగిస్తే వేల మంది రైతులతో సిపిఐ పార్టీ నేతృత్వంలో ఐటిడిఏ ముట్టడికి వెనకడబొమని హెచ్చరిస్తున్నాం.

## అధికారం మారిన మారని దళిత విద్యార్థుల బ్రతుకులు

- ఎస్సీ హాస్టల్లో 80 మంది విద్యార్థుల కు ఒకే బాత్ రూమ్







నల్గొండ జిల్లా ప్రతినిధి, జూలై 29 (మన ప్రజావాణి): డీవీకే రోడ్డు శాంతినగర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఘోష. తమ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులు. అన్నం కూడా సరిగా పెట్టలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. 20 రూపాయల పెరుగు తో 80 మంది విద్యార్థులకు మజ్జిగ. హాస్టల్లో ఒకే ఒక్క బాత్రూం 80 మంది వాడుక. మూడు రోజుల నుంచి అన్నం కూడా తినకుండా ఉన్న విద్యార్థులు. సంవత్సరం నుంచి ఇదే తంతు. వేరే బిల్డింగ్లో హాస్టల్ మారుస్తాం అంటుర్రే తప్ప ఏ ఒక్క అధికారి వచ్చి మా సమస్యలు పరిష్కరించడం లేదు. జిల్లా కలెక్టర్ వెంటనే మా సమస్యను పరిష్కరించేంతవరకు విశ్రమించేది లేదు అంటున్న విద్యార్థులు. జిల్లా కలెక్టర్ ను కలవడానికి ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ విద్యార్థులు వెళ్ళినారు.

## ఎం.జే.పీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై ఆగ్రహం చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట జులై 29 (ప్రజావాణి)హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎం.జె.పి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్లోని సైదాపూర్ ఎం.జె.పి. పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటనపై విచారణ నిమిత్తం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పర్యటించారు. ఈ ఘటన పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే కాక, విద్యార్థుల భద్రత, ప్రభుత్వ నిర్లక్ష్యం పై పలు ప్రశ్నలు సంధించారు. పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన పై ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటన పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పాఠశాల ప్రిన్సిపాల్పై మండిపడ్డారు. మీ సొంత పిల్లలను ఎలుకలు కొరికితే ఇలాగే ఉంటారా అంటూ ప్రశ్నించారు. పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారుకేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలు ఎలా



ఉన్నాయో, ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గురుకులల్లో 100 మందికి పైగా విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై రూ. 1,25,000 వెచ్చించి వారి భవిష్యత్తు కోసం బాటలు వేశారని గుర్తు చేశారు. విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని, అన్ని సౌకర్యాలు కల్పించి మంచి విద్య అందించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి పదవి ముఖ్యమంత్రి చేతిలో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారికి లక్ష రూపాయల భోజనం పెట్టిన ప్రభుత్వం, విద్యార్థుల విషయంలో ఇంత కక్ష సాధింపు ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటనలో బాధ్యతారహితంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ రాణిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకూడదని అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

# నాగార్జున సాగర్ డ్యాం 26 గేట్లు ఓపెన్ చేసిన మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి, జులై 29 (మన ప్రజావాణి):వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి పంచవర్ష ప్రణాళిక లోనే తొలి ప్రధాని నవ భారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రు ఆధునిక దేవాలయా లకు అంకురార్పణ చేశారని, నెహ్రు వేసిన పునాది ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర ప్రధాయ ని గా మారిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా ప్రారంభమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు అని వివరిం చారు. మంగళవారం ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట ఖరీఫ్, రబీ సీజన్ లతో పాటు ప్రస్తుత ఖరీఫ్ కు సమృద్ధిగా కృష్ణా జలాశయాలు నిండు కుండల్లా ఉన్నాయన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, నిర్దిష్ట షెడ్యూల్ కు ముందే ఎడమ కాలువ ద్వారా మూడు వేల క్యూసెక్కుల నీటిని విడు ద ల చేసి రైతాంగానికి ప్రభుత్వం బాసటగా నిలిచిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కల నేతృత్వంలో రాష్ట్రంలో ధాన్యం దిగు బడి రికార్డు సృష్టించిందని వివరిం చారు. సమిష్టి నిర్ణయాలతో పోయిన సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని, ఇది యావత్ భారతదేశము లోనే అరుదైన రికార్డ్ సృష్టించిందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు విస్తీర్ణం 22.12 లక్షల ఎకరాలు కాగా తొలి ప్రధాని నెహ్రూ తో పిలువ బడుతున్న కుడి కాలువ



ఆయకట్టు 11. 74 లక్షల ఎకరాల ని, మలి ప్రధాని దివంగత లాల్ బహదూర్ శాస్త్రి పేరుతో పిలువబడుతున్న ఎడమ కాలువ విస్తీర్ణం 10.38 లక్షల ఎకరా లని చెప్పారు. అందులో తెలంగాణా భూభాగంలో 6.30 లక్షల ఎకరాలకు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో 4.08 లక్షల ఎకరాల కు సాగునీటి తో పాటు త్రాగు నీరు అందిస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు అంటూ కితాబునిచ్చారు. జిల్లాల వా రిగా చూస్తే నల్లగొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యపేట జిల్లా లో 2.30 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాకు 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 1955 డిసెంబర్ 10 న తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టు 1967 నాటికి స్పిల్ వే పను ల పూర్తి చేసుకుందని తెలిపారు. అదే సంవత్సరంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. 1974 నాటికి క్రస్ట్ గేట్లు పూర్తి చేసి పూర్తి స్థాయిలో నీటిని నిలువ చే యడం జరిగిందని, 2005 నాటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నామని, ఎడమ కాలువ పొడవు 180.75 కిలో మీటర్లు కాగా 21 వ బ్రాంచ్ కేనాల్ పొడవు 112.02 కిలో మీటర్లు అని, తెలంగాణా భూ బాగం లో 15,642 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని వివరించారు. అరుమార్లు శాసనసభ్యుడిగా ఒక మారు లోకసభ సభ్యుడి గా కృష్ణా పరివాహక ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించడం అదృష్టం గా భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతాంగం సమస్యలు తెలిసిన వాడి గా రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వ హయాంలో సమృద్ధిగా సాగు నీరు అందిస్తామన్నారు. 30 వేల క్యూసెక్కుల నీటి వినియోగంతో సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 7 యూనిట్స్ లలో 700 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, ఎడమ కాలువ నీటి వినియోగంతో 2 యూనిట్స్ లలో 60 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గంజాయి కేసులో పట్టుపడ్డ ముగ్గురు నిందితులు రిమాండ్

నల్గొండ జిల్లా ప్రతినిధి, జులై 29 (మన ప్రజావాణి):తల్లమల్ల శివ శంకర్ ఏ శివ తండ్రి చంద్రయ్య, వయస్సు 24 సం,, కులం: మాల, నివాసం కేశవ రావు నగర్ కాలనీ, జూబిలీ హిల్స్ కాలనీ వెనుక, నల్గొండ పట్టణం, భక్తుల శబరి గిరీష్ తండ్రి లక్ష్మణ్, వయస్సు 26 సం,, కులం వడ్డెర, వృతి ప్రైవేట్ జాబ్, నివాసం ఇంటి నెం. 1-37-1509/బి, అన్ననగర్, బాలమ్రై, బేగంపేట్ ఎయిర్ పోర్ట్ దగ్గర, సికింద్రాబాద్, యాసా భాను ప్రకాష్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి, వయస్సు 25 సం,, కులం రెడ్డి, నివాసం ఇంటి నెం. 9-173/ఏ టి, రాఘవేంద్ర కాలనీ, ఇండియన్ బ్యాంక్ వెనుక, నార్కెట్పల్లి, నల్గొండ నిందితులు తల్లమల్ల శివ శంకర్, భక్తుల శబరి గిరీష్ లు రాజస్థాన్లోని వివేకనంద గ్లోబల్ యూనివర్సిటీ నందు అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారు. అదే సమయంలో ఇద్దరు గంజాయికి అలవాటుపడ్డారు. నిందితుడు తల్లమల్ల శివ శంకర్, యాస భాను ప్రకాశ్ రెడ్డి లు ఇంటర్మీడియట్ నుండి స్నేహితులు. నిందితుడు శివశంకర్ తనకి గంజాయి అవసరం ఉన్నప్పుడల్లా అతని స్నేహితులైన శబరి గిరీష్ మరియు భాను ప్రకాష్ నుండి తీసుకొని వాడుకునేవాడు. శబరి గిరీష్ హైదరాబాద్ లోని ఫహత్ నగర్ నుండి గంజాయి తెచ్చుకునేవాడు. గత సంవత్సరం 2024 లో మార్కెట్ పోలీస్స్టేషన్ వారు చేసిన పట్టుబడి చేసే గంజాయి కేసులో జైలుకు పంపినారు. అయినా కూడా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. నిందితుడు శివశంకర్ నల్గొండ పట్టణంలో గంజాయి అలవాటు ఉన్నవారు. చాలామంది ఉన్నారు అని వారికి గంజాయిని అమ్మి ఎక్కువ మొత్తంలో సొమ్ము చేసుకోవచ్చని దురుద్దేశంతో, వారం రోజుల క్రితం ముగ్గురు నిందితులు కలిసి పాత్ నగర్ లోని ఒక మహిళ వయసు సుమారు 50 నుండి 20 సంవత్సరాలు నుండి 1.5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి నల్గొండ కు తీసుకొని వచ్చారు. అందులో కొంత భాగాన్ని చిన్న చిన్న పాకెట్లుగా చేసి నల్గొండ పట్టణంలోని అవసరం ఉన్న కొంతమంది వ్యక్తులకు పాకెట్ ఎనిమిది వందల రూపాయలు చొప్పున అమ్మినాడు. తేదీ 28.07.2025 రోజున ఉదయం మిగిలి ఉన్న గంజాయిని ముగ్గురు వ్యక్తులు సమంగా పంచుకొని నల్గొండ పట్టణంలో అమ్మడానికి వెళ్దామని చూస్తుండగా పోలీసు వారు నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసినారు. వారి వద్దనుండి 1.21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు శివ శంకర్, శబరి గిరీష్ ల నుండి వారు ఉపయోగించిన రెండు స్మార్ట్ ఫోన్లను




స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుబడు చేసిన నల్గొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఎస్ ఐ సైదులు, గోపాల్ రావు సిబ్బంది షకిల్, సత్యనారాయణ, లింగస్వామి, సైదులు, అఖిల్ లను నల్గొండ జిల్లా ఎస్. పి శరత్ చంద్ర పవార్ ఐ. పి.ఎస్ అభినందించారు.

# అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి, జులై 29 (మన ప్రజావాణి):టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ డిమాండ్ చేశారు.నాంపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల నరసింహులగూడెంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలును అక్రమంగా మునుగోడు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల పులిపలుపులకు అక్రమంగా డిప్యూటేషన్ వేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీ.వో. ఎం.ఎస్ నెంబర్.25. విడుదల చేసిందని ఈ జీ.వో ప్రకారం 11 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని జీ.వోలో ఉన్నదని, జీ.వోను పాటించకుండా మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ అధికారి మౌఖిక ఆదేశాలతో ఆ ఉపాధ్యాయురాలిని మునుగోడు మండలం లోని పులిపలుపులకు అక్రమంగా పంపించారని, అదే రోజు టీ.ఎస్.యు.టి.ఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ కి అక్రమ మౌఖిక ఆదేశాలను నిలుపుదల చేయాలని వినతి పత్రం ఇచ్చారు. నాంపల్లి మండల మీడియా మిత్రుల సహకారంతో జిల్లా విద్యాశాఖ అధికారి గారు మౌఖిక ఆదేశాలను రద్దుచేసి, ఆ ఉపాధ్యాయురాలు నరసింహుల గూడెంలో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ పైరవీలతో విద్యార్థులు ఉన్నచోట కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనం కోసం విద్యాశాఖ అధికారి కలెక్టర్ నోట్ ఫైల్ తేదీ: 28.7.2025న ఆర్డర్ జారీ చేశారు. అనారోగ్య సమస్యలని నోటిఫైల్లో పేర్కొనడం జరిగింది. అనారోగ్యం ఉన్న సందర్భంలో ఉద్యోగి మెడికల్ లీవ్ లు పెట్టుకునే నిబంధన కూడా ఉన్నది. కానీ అలా కాకుండా ఏకంగా నరసింహులగూడెంలో విద్యార్థులు ఉన్నప్పటికీ అక్రమంగా ఉద్దేశ పూర్వకంగా పైరవీలతో విద్యాశాఖ అధికారి డిప్యూటేషన్ వేయడం దానికి మండల విద్యాధికారి "సై" అంటూ ఈరోజు రిలీవ్ చేయడం సరైన విధానం కాదని వారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలి గాని



విద్యార్థులు ఉన్నచోట చోట నుండి అక్రమంగా ఉపాధ్యాయురా లను డిప్యూటేషన్ వేయడం లో ఆంతర్యం ఏమిటని వారు అధికారులు ప్రశ్నించారు. నర్సింలగూడెం పాఠశాలలో ప్రస్తుతం 16 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే కొంతమంది విద్యార్థులు కూడా వచ్చారని ప్రస్తుతం ఒక ఉపాధ్యాయుడు బోధన చేయడం సాధ్యం కాదని, ఇది ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో నెంబర్. 25 విరుద్ధంగా ఆర్డర్ ఇచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి మీద మరియు మండల విద్యాధికారి మీద చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్కు మరియు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. గత జూన్ నెలలో కూడా చిట్టెంపాడు పని చేస్తున్న ఒక ఉపాధ్యాయురాలును అక్రమంగా పైరవీలతో రంగారెడ్డి జిల్లాకు డిప్యూటేషన్ వేశారని, ఆ పాఠశాలలో ప్రస్తుతం 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని అక్కడ ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం నరసింహుల గూడెం ప్రధానోపా ధ్యాయురాలును కూడా ఈ విధంగానే అక్రమ డిప్యూటేషన్ వేశారని మొత్తం మీద నాంపల్లి మండలం లో ఏకంగా జిల్లాలను దాటించి మండలాలను కూడా దాటిస్తూ అక్రమంగా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం కొరకు,ప్రభుత్వ పాఠశాలల మూత వేయడం కోసమే జిల్లా విద్యాశాఖ అధికారి పనిచేస్తున్నారని ఇది ఏమాత్రం ఆరోగ్యకరమైనది కాదని వారి హితవు పలికారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ఎంతో కృషి చేస్తున్నారని, పాఠశాలల మౌఖిక వసతుల కొరకు ప్రాధాన్యత ఇస్తూనే, ఇటీవల పదవ తరగతిలో ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహిస్తున్నారని వారన్నారు. నాంపల్లి మండలం లో మాత్రం వేరే జిల్లాకు వేరే మండలానికి ఉపాధ్యాయులను అక్ర మంగా పంపిస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను గండి కొడుతు న్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికా రుల పైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అక్రమ డిప్యూ టేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలను వెంటనే ఆయా పాఠశాలకు పంపించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడి పేద విద్యార్థులను న్యాయం చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు జింకల సత్యనారాయణ, కస్పరాజు వెంకన్న పాల్గొనారు.

# రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

- ఐటీడీఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్
- గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు
- గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా బారినపడకుండా జాగ్రత్తలు
- గిరిజనలకు వివిధ రకాల జబ్బులకు వైద్యం అందించాలి





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం జూలై 29, (మన ప్రజావాణి):** వర్షాకాలంలో ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్, డెంగు మరియు మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి, అన్ని రకాల టెస్టులు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ అన్నారు. మంగళ వారం నాడు భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది మరియు రికార్డులను పరిశీలించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీస్త్రీలు సమయానుకూలంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ మరియు వార్డులలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. అంతకు ముందు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ పక్కనగల గిరిజన మహిళ ఆరోగ్య కార్యకర్తల శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా కరెంటు మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూంలు, డోర్లు వారికి సౌకర్యంలా ఉండేలా మరమ్మత్తులు చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్ఓ సైదులు, ఏటీడీఓ అశోక్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, టిపి శ్రీనివాస్, హెచ్ఈవోలు కృష్ణయ్య, లింగా నాయక్, శిక్షణ కేంద్రం ట్యూటర్లు లక్ష్మి, పావని, వార్డెన్ సుశీల, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంప్ ఉమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం

- వీహబ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళా పరిశ్రామికవేత్తలకు సదస్సు







**భద్రాద్రి జిల్లా బ్యూరో జూలై 29, (మన ప్రజావాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వీహబ్ (ఉమెన్ ఎంట్రిప్రెన్యూర్స్ హబ్ మినిస్ట్రీ ఆఫ్ ఐటీఈ & గౌట్ ఆఫ్ తెలంగాణ) డిఆర్ డిఎ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు మరియు మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ నిధులతో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ ఎంఎస్ఎంఈలకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని వీహబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, మరియు హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ & డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ & మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుందని వీహబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ తెలిపారు. కాగా నిర్వహించిన ఈ బూట్క్యాంప్ లో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ విద్యాచందన, డీ. పి.ఎం అనురాధ మరియు వీహబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ

- గిరిజన గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు
- గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు శుభ్రత గురించి అవగాహన కల్పించాలి




**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం జూలై 29, (మన ప్రజావాణి):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో సీజనల్ గా వచ్చే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలకుండా సంబంధిత మలేరియా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాలలో మలేరియా, డెంగు, టైఫాయిడ్ వ్యాధులు కట్టడి చేసి మరణాలు జరగకుండా చూడాలని ఐటీడీఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ సూచనల మేరకు మలేరియా నోడల్ పర్సన్స్, సబ్ యూనిట్ ఆఫీసర్స్, టెక్నికల్ సూపర్వైజర్స్ తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు మలేరియా అధికారులు, సిబ్బంది గ్రామాలలో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి నెల ఏడవ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించి, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది కలిసి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే, ఫ్రైడే పాటించాలని, ఏదైనా గ్రామంలో మలేరియా కేసులు వచ్చినట్లు నిర్ధారణ అయితే ఆ గ్రామంలో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మలేరియా కేసులు పాజిటివ్ అని తేలితే వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేసి సరిపడా మందులు అందజేయాలని అన్నారు. 15 రోజులకు ఒకసారి ప్రతి పాఠశాల, వసతి గృహాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని వారికి సుచి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడ మీయాలజిస్ట్ ఇమ్మానియేల్, హెచ్ఇఓ లింగా నాయక్, డిపిఎంఓ పాయం శ్రీనివాస్, హెచ్ ఇ ఓ గోంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులోకి రక్త నిల్వ కేంద్రాలు

- నేడు ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు
- రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్ళే దుస్థితి నుండి విముక్తి
- స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డిసి హెచ్ఎస్ డాక్టర్ రవిబాబు
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయంతో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది.




**భద్రాద్రి జిల్లా బ్యూరో జూలై 29, (మన ప్రజావాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లాలో కేవలం కొత్తగూడెం, భద్రాచలంలో మాత్రమే రక్తనిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఇల్లందులో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది. ప్రస్తుతం గర్భిణి స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా, తలసేమియా, ఇతర రక్త హీనతతో ప్రతినెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి, రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భంలో రక్తం కోసం మణుగూరు, అశ్వరా వుపేట ఇల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హవర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023లో మంజూరైన ఇల్లందు, మణుగురు, అశ్వరావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్య ని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలివ్వగా ఈ రోజు అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి.

# ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

- డాక్టర్ సుధా రాజేంద్రఅడిషనల్ డి ఎం హెచ్ ఓజిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో




**జమ్మికుంట జులై 29 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి ,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని డాక్టర్ సుధా రాజేంద్ర అడిషనల్ డి ఎం హెచ్ ఓ కరీంనగర్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగిందిఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ బిందు,మోహన్ రెడ్డి హెల్త్ హెడ్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ,దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం వాణి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెలకు నీలి నాలుక టీకాలు

- సకాలంలో టీకాలు వేయించాలి: డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్



**షాబాద్// జులై 29 (మన ప్రజావాణి):** షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో పశుసంవర్ధక వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బందితో కలిసి హైతాబాద్ గ్రామంలోని చర్ల సత్తయ్య, శేఖర్ యొక్క దాధాపు 60 గొర్రెలకు వర్షాకాలంలో సంభవించే నీలి నాలుక వ్యాధుల నివారణ టీకాలను వేసారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మహమ్మద్ ఖాజమియా పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల చంద్రారెడ్డి,ఎండి బురాన్,నర్సిహ్మా,సతీష్, ఆకుల కృష్ణ, యాదయ్య, మహేష్, రాఘవేందర్, ప్రశాంత్, రమేష్ ,సాయి, కృష్ణ, రవి, మల్లయ్య గౌడ్, రామచంద్రయ్య, మల్లేష్, అంజద్, శేఖర్, మహేందర్, ఆంజనేయులు ,బాలయ్య,మంగళి మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

- గంజాయి కేసుల చెదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రసంశ పత్రాలు.
- జిల్లాలో ఆరు నెలల వ్యవధిలో 37 కేసులలో 95 మంది అరెస్ట్,3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం.
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**రాజన్న సిరిసిల్ల //మన ప్రజావాణి :** జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా కఠినతరం చేసి గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు, ప్రసంశ పత్రాలు జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.....జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,గంజాయి కొన్న,సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ అక్రమ గంజాయి రవాణాపై,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో 37 కేసులలో 95 మందిని అరెస్ట్ చేసి 3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# రక్తదానం చేసి ప్రాణదానం చేసిన యువకులు




**కోరుట్ల,జులై 29 (ప్రజావాణి)** జగిత్యాల ఆసుపత్రిలో నిమిత్తం పేషంట్స్ కి అత్యవసరంగా ఒకరికి ఓ పాజిటివ్ మరొకరికి ఎబి పాజిటివ్ రక్తం అవసరం వేద్యులుతెలుపారు. విషయాన్నీ కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఆమెర్ ఖాన్ (ఖాన్ సాబ్)కు పేషంట్స్ బందువులు తెలుపారు తను వెంటనే సానుకూలంగా స్పందించి చాలా ప్రయత్నం చేయడంతో దొరక పోవడం తో వెంటనే జగిత్యాల చెందిన ఇస్లాంపుర యూత్ సభ్యుడు ఎండి ఫయాజ్ కి చెప్పగా తను వెంటనే తన మిత్రులకు తెలిపారు వాళ్ళు జగిత్యాల గవర్నమెంట్ బ్లడ్ సెంటర్ కి వెళ్లి రక్తం దానం చేశారు. రక్తదానం చేసి ప్రాణదానం చేసిన యువకులను కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఆమెర్ ఖాన్ (ఖాన్ సాబ్),జగిత్యాల సోషల్ వర్కర్ రియాజ్,షాఖాన్, నజీమ్,షాను,రైటర్ సమీద్ ఖాన్ అభినదించారు.

# ఆంధ్రలో పరిశ్రమలు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర ప్రయత్నాలు..

- పోయిన సర్కారు పెట్టుబడి దారులను రాకుండా చేసింది.
- పరిశ్రమలు వచ్చేందుకు అన్నివిధాల సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు .
- చదువుకున్న వారికి ఉద్యగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం..
- గత వైసీపీ సర్కారు అభివృద్ధికి సంబంధించి ఆయా శాఖలకు తాళాలు వేశారు..
- పలాసలో. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి కింజరాపు అచ్చం నాయుడు...









**పలాస, ప్రజావాణి ప్రతినిధి :**నవ్యాంధ్ర ప్రదేశ్ లోకి పరిశ్రమలు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యము కృషి చేస్తున్నారూ అలాగే ఇక్కడ చదువుకున్న వారికి ఉద్యగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి . గత ప్రభుత్వము అభివృద్ధికి తాళాలు వేసారు .. అయితే ప్రజలు కూటమి సర్కార్ కు గెలిపించిన ప్రజలకు మంచి పేరు రావాలని మంత్రి అచ్చం నాయుడు అన్నారు . ఏడాది కాలములో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల కొత్త ఉద్యోగాలు ఆగస్టులో ఉద్యగ నియమాలకు పత్రాలు ఇస్తామన్నారు. ఇక్కడ ప్రధానంగా పండించే జీడి పంటకు మద్దతు ధర కూడా ప్రభుత్వం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.. ఇక్కడ జీడి రైతులు దశాబ్దాల గా ఇక్కడ జీడి రైతులు గిట్టుబాటు ధర అలాగే జీడి బోర్డు కోసము అడిగారని ,అందుకోసము కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారముతో కేంద్ర వ్యవసాయ మంత్రి తొ జీడి సమస్య ను వారి ద్రుష్టికు తీసుకెళ్ళమని మంత్రి గుర్తు చేశారు.పలాసకు సాగునీరు అందించేందుకు వీలుగా ఆదేశాలు ఇచ్చాను ..పలాస నియోజకవర్గము పలాస కు వంశ ధార నుంచి ఇక్కడకు సాగునీరు అందించేందుకు వీలుగా అధికారులు తో మాట్లాడను ఆయన గుర్తు చేశారు..సాగునీరు అందించేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి చెప్పారు.ఉద్దానము లో కార్గో ఎయిర్పోర్ట్ వస్తె జిల్లా అభివృద్ధి టెక్కలి లో ఏర్పాటు చేయాల్సిన ఎయిర్ పోర్టు పలాస అబివృద్ధి కోసం ఒకే అన్నాము ..ఉద్ధానం అబివృద్ధి జరగాలంటే ఎయిర్ పోర్టు వద్దు అని అనకుండ ఉండాలి వెనుక బడిన ఉద్దానము అన్ని విధాల అబివృద్ధి జరిగేందుకు వీలుగా కార్గో ఎయిర్పోర్ట్ పోర్టు వద్దు అని అనకూడదని మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు .. అబివృద్ధి కోసం సహాయము చేసిన బాధిత లకు తగిన న్యాయము సర్కార్ చేస్తుందని మంత్రి అన్నారు..కాశీబుగ్గ లోనీ రైల్వే వంతెన పనులు అలాగే ఆఫ్ సోర్ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేశామని మంత్రి చెప్పారు..మూడు దశాబ్దాల సమస్యకు నేడు శంకుస్థాప్నలు చేసిన మంత్రీ, ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస నియోజకవర్గం లోని వజ్రపు కొత్తూరు మండలం లోని పూడి లంక గ్రామంలో నీ రోడ్డుకు శంకు స్థాపన చేశారు సుమారు నాలుగు కోట్ల రూపాయలు తో పూడి లంక రోడ్డుకు శంకు స్థాపనలు చేసారు.. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అలాగే స్తానిక ఎమ్మెల్యే గౌతు శిరీష అలాగే కొత్త మార్కెట్ కమిటి చైర్మన్ మల్లా కృష్ణారావు తన ఫ్యానల్ కు ఎమ్మెల్యే పదవి శుభా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపి సి చైర్మన్ వజ్జ బాబురావు తదితరులు పాల్గొన్నారు. విలేకర్లుకు పట్టించుకోని కొత్త మార్కెట్ కమిటి..కూటమి సర్కార్ పాలనలో. ప్రజాస్వామ్య వ్యవస్థ కు మంచి పేరు ఉంది..అయితే రాష్ట్ర కేబినెట్ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు పాల్గొన్న మార్కెట్ కమిటి చైర్మన్ మల్లా కృష్ణారావు ఫానల్ కు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాలుగు స్తంభమైన పట్టించుకోలేదు.మంత్రి కింజరాపు అచ్చు నాయుడు , జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,అలాగే స్తానిక ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్న సభలో విలేకర్లు కు అసలు పట్టించు కోవడములేదని ఇక్కడ జర్నలిస్టు లు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. పెద్ద పత్రిక విలేకర్ ను ఇక్కడ అసలు పట్టించు కోవడములేదని పలువురు జర్నలిస్టులు ఎవరికి అడగ లేకే తేనెలో పడ్డ ఈగాలా మారిందని గుర్తు చేస్తున్నారు..

## సోంపు గింజల నీళ్లను రోజూ తాగాల్సిందే.. ఎందుకో తెలిస్తే ఇప్పుడే తాగడం ప్రారంభిస్తారు..!

భోజనం చేసిన తరువాత కొందరు సోంపు గింజలను తింటుంటారు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్ కూడా ఏర్పడకుండా అడ్డుకోవచ్చు. అయితే సోంపు గింజలను వాస్తవానికి రోజూ తినవచ్చు. కానీ వీటిని తినడం అంతగా ఇష్టపడకపోతే సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. లేదా రాత్రి పూట సోంపు గింజలను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. సోంపు గింజల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అజీర్తి తగ్గుతుంది.బరువు తగ్గేందుకు..సోంపు గింజల నీళ్లను సేవించడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. అసిడిటీ తగ్గుతుంది. ఐబీఎస్ అనే అనారోగ్య సమస్య ఉన్నవారు ఈ నీళ్లను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. ఈ నీళ్లలో సహజసిద్ధమైన డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే నీటిని బయటకు పంపిస్తాయి. దీంతో బరువు తగ్గవచ్చు. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలు సైతం బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. మూత్రాశయ సమస్యలకు..సోంపు గింజల నీళ్లను తాగడం వల్ల మూత్రం అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా సోడియం తగ్గించబడుతుంది. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. మూత్రాశయ సమస్యలు ఉన్నవారు ఈ నీళ్లను తాగితే మేలు జరుగుతుంది. మూత్రాశయ ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా సాఫీగా జారీ అవుతుంది. సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, క్వర్సెటిన్, విటమిన్ సి ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో తీవ్రమైన వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ...

- రాష్ట్ర పౌరసరఫరాలు నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో పేదలను పట్టించుకోలేదు.
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.









**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 29 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు , నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధి దారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగు తుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని , తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు. రేషన్ కార్డ్ యూనిట్స్ 19,164 నెంబర్ ఆడిషన్స్ 22,034 మొత్తం యూనిట్స్ 41,198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భూనాది కాని ధర్మారెడ్డి , పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూ సేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని , ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని , ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో బాగంగా పేదలు , రైతులు పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. .ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు , విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల న్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహాన్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్
- లబ్ధిదారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..
- 5 మండలాలు,2పట్టణాల పరిధిల చెక్కుల పంపిణీ.





**జమ్మికుంటజులై 29 (ప్రజావాణి):**పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.నియోజకవర్గపరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు 51,14,000/- విలువ చేసే చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని ,చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు.ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారుప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలుప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని,ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ లు,డైరెక్టర్లు,దేవస్థాన చైర్మన్ లు సీనియర్ నాయకులు, ఎస్సీ,ఎస్టీ ,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

- ఎమ్మెల్యే కార్యాలయంలోకళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కల పంపిణి లో పాల్గొన్న కౌశిక్ రెడ్డి దంపతులు





**జమ్మికుంట జులై 29 ( ప్రజావాణి):**హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసినకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజూరాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# బీసీల ఓట్లతో గెలిచామన్న విషయాన్ని మర్చిపోవద్దు....

- బీసీలను మోసం చేసిన పార్టీలను, నాయకులకు స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెపుతారు
- బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించే నేతల్ని ఆ భగవంతుడు కూడా క్షమించడు
- బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్



**మన ప్రజావాణి// వేములవాడ,జూలై 29:**గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా,ఆర్థికంగా, విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని అనేకమైన వాగ్దానాలను చేసి వాటి అమలులో చిత్త శుద్ధి కనబరచడం లేదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్య,ఉద్యోగం,ఉపాధి,రాజకీయంగా ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ,ఉభయసభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులను 4 నెలల నుండి పెండింగ్లో ఉన్నదని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లుల ఆమోదం అసాధ్యమని, కులగణన సర్వే శాస్త్రీయంగా జరుగలేదని,42 శాతం బీసీ రిజర్వేషన్లలో,10 శాతం వ౦౦ స్లీ వ్౦స , బీ సీ ల క౦ కేటాయించిన రిజర్వేషన్లు తొలగించా లని,42 శాతం పూర్తిస్థాయిలో బీసీలకే కేటాయించాలని ,అలా చేస్తేననే కేంద్ర ఆమోదం లభిస్తుందని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం సాధ్యపడుతుందని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు చెందిన బీసీ నేతలు బాహాటంగా చెబుతున్నారని నరేందర్ అన్నా రుకాంగ్రెస్,బీజేపీ నేతలు పరస్పర విమర్శలు మాని సమన్వయం తో, సమిష్టిగా, సమాలోచనలతో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో,రాజకీయాల్లో చట్టబద్ధంగా ,శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని నరేందర్ కోరారు .ఇప్పటికే రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీలను,నేతలను బీసీ వర్గా లు అసహ్యించుకుంటున్నాయని, ముస్లింలను అడ్డం పెట్టుకొని బీసీలకు అన్యాయం చేస్తే,బీసీ వర్గాలు ఆ భగవంతుడు కూడ క్షమించడని,బీసీ ఓట్లతో నేతలై,బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడడం ఎంతవరకు సమంజసమని ,రిజర్వేషన్ల కు అడ్డుపడే వారికి,వారి పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతామని నరేందర్ అన్నారు. ఎన్నికలొస్తే బీసీలు గుర్తొస్తారు, ఎన్నికలు అయిపోయాక వాళ్ళ తీరు మాత్రం ఎరుధాటాక తేప్పెను తగులబెట్టినట్లుగా, రిజర్వేష న్లను వ్యతిరేకిస్తున్నారని, బీసీ ఓట్లతో గెలుపొంది,రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న నేతలు ఎవరైనా సరే రాజీనామా చేసి మళ్ళీ గెలవా లని నరేందర్ డిమాండ్ చేశారు.ఎ వరికి వారే యమునాతీరే అన్నట్లుగా వ్యవహరించకుండ, సమిష్టిగా,సమన్వయంతో బీసీ వర్గాలను,అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి ప్రధానిని,రాష్ట్రపతిని, పలు వురు కేంద్ర మంత్రులను కలవాలని,బీసీ రెండు బిల్లులు ఆమోదం పొందేదాక ఢిల్లీలోనే మకాం పెట్టాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.. .

# బతుకమ్మ చీరల పైసలు ఇచ్చి బతుకులు మార్చింది కాంగ్రెస్

- ఎస్సీల భూములు లాక్కుంది బి ఆర్ ఎస్ నాయకులు కదా..?
- చంద్రబాబు తో మిలకత్ అయింది మీరు కదా...?
- తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లకు కాంట్రాక్టు ఇచ్చింది మికు తెల్వదా...?
- బి ఆర్ ఎస్ హయాంలో ఇసుక అమ్ముకుంది ఎవరు...?
- ఆగయ్య ముఖ్యమంత్రి ని ప్రశ్నించే స్థాయి నీకు లేదు...?
- సిరిసిల్ల ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో చొప్పదండి ప్రకాష్.




**రాజన్న సిరిసిల్ల//మన ప్రజావాణి:**తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లకు కాంట్రాక్ట్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం కదా ఆంధ్ర నాయకులతో మీలాకాత్ అవుతూ కాంగ్రెస్ పార్టీ పై కుట్రలు పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య చేసిన వాక్యాలను ఖండిస్తూ సిరిసిల్ల పట్టణం ప్రెస్ క్లబ్ లో మంగళవారం రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... బిఆర్ఎస్ పార్టీ హయంలో ఎస్సీల భూములను లాక్కుంది మీ నాయకులు కాదా అంటూ ప్రశ్నించారు. దొరల పాలనలో దొరలకే మేలు జరిగిందని అన్నారు.ఆంధ్ర కాంట్రాక్టర్లకు తెలంగాణలో కాంట్రాక్టు ఇచ్చింది మీరు కాదా అంటూ మండి పడ్డారు. ఆంధ్ర నాయకులతో మీరు మీలాకాత్తై కాంగ్రెస్ పార్టీని బధనం చేసే కుట్ర పన్నుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రిని ప్రశ్నించే స్తాయి తోట ఆగయ్య లేదంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని ఓర్వలేకనే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ హయం లో ఇసుక అమ్ముకొని దోచుకుంది మీరు కదా అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనలో యూరియా కొరకు రైతులు చెప్పులు లైన్లో పెట్టింది గుర్తు లేదా అంటూ మండిపడ్డారు. కెసిఆర్ అప్పు చేసి పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్దుబాట్లు ఎలాగైనా బద్నాం చెయ్యాలని చూస్తున్నారని అన్నారు. లిక్కర్ స్కామ్ లో దోచుకొని దాచుకుంది మీరు కదా అని అన్నారు. ఇంటికో ఉద్యోగమన్నారు ఎక్కడ ఇచ్చారో బి ఆర్ ఎస్ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాకు గురైన భూములను కాంగ్రెస్ పార్టీలో వెలికి తీస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బతుకమ్మ చీరల పైసలు ఇచ్చి బతుకులు మార్చాయని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,గోనె ఎల్లప్ప, కత్తెర దేవదాస్,కల్లూరి చందన,నల్ల శ్రావణ్,గడ్డం కిరణ్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కుడిక్యాల రవి, వేముల రవి, గుండ్లపల్లి గౌతమ్,భీమవరం శ్రీనివాస్,వంతడుపుల రాము, చేన్నమనేని కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్లో హనుమంతు నాగభూషణ్ సేవలను పరువురు ప్రశంసలు..

- రెండుదశాబ్దాలుగా ఎయిడ్స్ నివారణ కోసం నిత్యం కృషి..
- ఐదేళ్ల పాటు జిల్లా కలెక్టర్ మీదుగా అవార్డులు







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఎయిడ్స్ నివారణ కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న హనుమంతు నాగభూషణ్ సేవలను పలువురు ప్రశంసలు కురిపిసున్నారు . అభిరుచికి అనువైన విద్య ఉండాలి విద్యకు అనుకూలమైన ఉద్యోగం ఉండాలి అనే చందంగా హెచ్ఐవి ఎయిడ్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ లో జిల్లా రిసోర్స్ పర్సన్ గా రెండు దశాబ్దాలకు పైగా పనిచేసిన హనుమంతు నాగభూషణరావు జిల్లా రాష్ట్ర పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక అవార్డులు రివార్డులు పొందారు .ఈయన శ్రీకాకుళం జిల్లా వాసి కావడం మరో విశేషం తాను చేస్తున్న సర్వీసులే కొలమానం కాదని భావించి ఆ సంస్థ అంచనాలకు మించి పనిచేసి శభాష్ అనిపించుకున్నారు. 2016 నుంచి 2024 వరకు ఐదేళ్లలో వరుసగా జిల్లా కలెక్టర్ నుండి పలు అవార్డులు పొందారు 2021 లో జాతీయ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు అందిస్తున్న ఈయన సేవలను గుర్తించి పురస్కారం అలాగే 2023లో విజయవాడ తుమ్మల కళాక్షేత్రములో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా ఉత్తమ సేవలకు గనుక అవార్డు అందుకున్నారు రాష్ట్రంలో ఉత్తమ పనితీరు అవార్డు లంబాడా తెగలలో గిరిజన సంక్షేమ కార్యక్రమాల కోసం సంబంధిత రంగాలలో పరిశోధనలు చేశారు దుర్భర జీవితాలను అనుభవిస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో తెలిసో తెలియకో అనేక ప్రమాదాలు బారిన పడిన మహిళలకు తగు సూచనలు చికిత్సలు అందించి ఎందరో అభాగ్యుల పాలిట ఆపద్బంధువు అయ్యారు. శ్రీకాకుళం జిల్లా ఎల్డబ్ల్యూఎస్ హేచ్చెర్ల యూనియన్ బ్యాంకు ను సంప్రదించి మహిళలు సొంత వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు ఇప్పించి అనేకమంది పీడిత తాడిత మహిళలను ఆదుకున్న ఘనత హనుమంతు నాగభూషణరావు ఎంతైనా అభినందనీయులనీ చెప్పక తప్పదు...

# జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీ పద్ధతిలో పరిష్కారం జరగాలి

- కేసులు రాజీ మార్గమే రాజమార్గము ...
- లోక్ అదాలత్ పురస్కరించుకొని పలాస కోర్టులో ప్రత్యేక సమావేశం





**పలాస ప్రజావాణి ప్రతినిధి:**రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ల వారి ఆదేశాలపై సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జి యూ మాధురి తెలియచేశారు...ఈ మేరకు మంగళవారం పలాస జూనియర్స్ కోర్టులో సమావేశము జరిగింది సెప్టెంబర్ 13వ తేదీన జరగబోయే లోకదాలత్ గురించి న్యాయవాదులు కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ సిబ్బంది మరియు చిట్ఫండ్ కంపెనీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ..ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజి అయ్యో విధంగా చూడాలని కక్షిదారులు అందరికీ ముందుగానే ఈ విషయంపై అవగాహన కల్పించాలని రాజీమార్గమే రాజమార్గమని అన్నారు ..రాజీ పడ్డ సివిల్ మరియు క్రిమినల్ కేసులను ముందుగానే తెలియజేయడం వల్ల ఫ్రీ= లోక్ అదాలత్ ద్వారా ముందుగానే కేసులు రెడీ చేస్తామని రాజీ చేస్తామని జూనియర్ సివిల్ జడ్జి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు బి కేర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ, ఏజీపీ పిండి వెంకట్రావు, సీనియర్ న్యాయవాదు లు ఎల్ చంద్రశేఖర రావు, కే రజనీ కుమార్, వి.రవికుమార్, జి ప్రభాకర్ రావు, కే లోకేశ్వరరావు, శ్యామ్ సుందర్ రావు, ఎర్రన్న , చిట్టిబాబు, అంది రామకృష్ణ ,, ఏఎస్ఐ గణపతి రావు కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ధర్మారావు సూపర్డెంట్ కే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లు... తగ్గుతున్న నార్మల్ డెలివరీలు

- ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు వైపు మొగ్గు చూపని వైద్యులు...
- వెయ్యి మంది లో సగము డెలివరీలు సీజియరిన్లు జరుగుతున్నాయి.?..
- డెలివరీల్లో వాడని ఫోర్ సిప్స్ విధానం....







**పలాస, ప్రజావాణి ప్రతినిధి :**సిక్కులు లో సాధారణ ప్రసవాలు తగ్గిపోతున్నాయి ..సిజిరేఇన్లు ఆపరేషన్లు పెరుగుతున్నాయి.. గతములో సాధారణ ప్రసవాలు అదికంగా ఉండేవి .. ప్రస్తుతం ఎక్కువగా డెలివరీలు ఆపరేషన్లు ద్వారా గా జరుగుతున్నాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనికి సంబంధించి శ్రీకాకుళం జిల్లా లో సాధారణ ప్రసవాలు తగ్గు ముఖము పడుతున్నాయి .. నెలలు నిండిన గర్భిణీలు ఆసుపత్రికి తీసుకొని వెలితే ఆపరేషన్ చేయాలని, లేక పోతే బిడ్డకు తల్లికి ప్రమాదమని వైద్యులు చెప్పడంతో చేసేది లేక సర్జరీకు ఒప్పుకుంటాన్నామని బాధితులు వాపోతున్నారు.ప్రైవేట్ ఆస్పత్రులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఇదే విధానం అమలు జరుగుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం తో సీజేరిన్లు తంతు నడుస్తుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వారి ఇష్టము వచ్చిన విధంగా వ్యవహరాస్తున్నారని ఇక్కడ చర్చ నడుస్తుంది. గతములో సాధారణ ప్రసవాలు జరిగేవి.. ఇప్పుడు అదికంగా డెలివరి కోసము వెళితే కోతలే చేస్తూ సామాన్య ప్రజలు నుంచి భారీగా సొమ్ములు తీసుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. గతములో ప్రసవము ఇబ్బంది అయితే ఫోర్ సిప్స్ సహకారంతో డెలివరీలు చేసే వారిని కొందరు వైద్యులు తెలిపారు..అసలు డ్రిప్ సెలైన్ విధానం అమలు చేయడానికి ఇష్టపడం లేదని తెలుస్తోంది .2024నుంచి 2025 సంవత్సరం లో జిల్లా వ్యాప్తంగా 2,846 డెలివరీలు జరిగాయని లెక్కలు చెబుతున్నాయి.. ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు 6, 288 మంది ప్రసవాలు జరిగితే ఇందులో సగానికి పైగా సర్జేలే జరిగా యని గణాంకాలు వెల్లడిస్తున్నాయి... జిల్లాలో చాలా మంది ప్రభుత్వ డాక్టరులు ప్రైవేటు ఆసుపత్రిలో నే వైద్యం అందించేం దుకు మక్కువ చూపిస్తున్నారని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు .. రోజు రోజుకు పెరుగుతున్న సెజీరియన్ల పై జిల్లా అధికారులు జోక్యం చేసుకొని అనవసర ఆపరేషన్లు ఆగేలా చూడాలని ఇక్కడ ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు..

# సల్లంగా చూడవయ్య నాగరాజా

- నసుల్లాబాద్ మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు
- పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



**నస్రుల్లాబాద్ జూలై 29 (మన ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలంలోని అన్ని గ్రామములో నాగుల చవితి వేడుకలనుమంగళవారం రోజున భక్తులు ఘనంగా జరుపుకున్నారు. నస్రుల్లాబాద్ ఎక్స్ రోడ్ వద్ద శ్రీ నాగులమ్మ ఆలయంలోని సల్లంగా చూడవయ్య నాగరాజా పుట్ట వద్ద భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సల్లంగా చూడవయ్యా నాగరాజా అంటూ మహిళలు నాగదేవతలను వేడుకున్నారు. తెల్లవారుజామున పుణ్య స్థానాలు ఆచరించి నోముల దారాలు,, పండ్లు, జొన్న పేలాలు పాలతో పుట్ట వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి నాగుల చవితిని ఘనంగా జరుపుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పరిశుభ్రత పై ద్రుష్టి పెట్టాలి

- ముస్తాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ మార్చాలని విజ్ఞప్తి.
- ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం.
- పంచాయతీ ఈవో రమేష్ కు వినతిపత్రం అందజేత.
- బిజెపి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్.



**ముస్తాబాద్,//మన ప్రజావాణి:** ముస్తాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చి పారిశుద్ధ్యం పరిశుభ్రతపై దృష్టి సారించాలని బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ కోరారు. ముస్తాబాద్ లో పారిశుద్ధం పరిశుభ్రత పై ద్రుష్టి పెట్టాలని గ్రామపంచాయతీ ఈవో రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ..... 15 సంవత్సరాల క్రితం మత్స్య శాఖ నుండి 10 లక్షలు, జెడ్పిటిసి నిధుల నుండి 10లక్షలు మార్కెట్ కోసం వెచ్చించి నిర్మించారు.కాని ఫిష్ మార్కెట్ షెడ్డు నిరుపయోగంగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందన్నారు.శివ కేశవ ఆలయం వద్ద ఉన్న నీళ్ల ట్యాంకును ఉపయోగంలోకి తేవాలన్నారు.అక్కడక్కడ నీళ్ల ట్యాంకులు నాచుతో పేరుకుపోయాయని వాటిని వెంటనే శుభ్రం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు.గత ప్రభుత్వం ముస్తాబాద్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని గొప్పలు చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయకపోగా మురికి కాలువల నీరు చెరువులో చేరి కలుషితంగా మారుతుందన్నారు.చెరువు కింద ఉన్న రెండెకరాల ప్రభుత్వ భూమిలో చిల్డ్రన్స్ పార్క్ నిర్మిస్తామని చెప్పిన గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు.డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ కారణంగా ఎస్సీ కాలనీ వాసులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే పరిష్కార మార్గం చూపాలని తెలిపారు.తాగు నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి గుంతలు తీసి వదిలేసిన వాటిని పూడ్చాలని సూచించారు. ముస్తాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చాలని గ్రామపంచాయతీ ఈవో రమేష్ ను కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి,నాయకులు మహేందర్, శంకర్,శ్రీనివాస్ రావు, పద్మ,సత్యం,రమేష్,వెంకటేష్, సత్యం,శ్రీనివాస్,అనిల్, రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట లో సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి..

- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్.






**పలాస, ప్రజావాణి ప్రతినిధి:**గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 204 లో ఉన్న ఎనిమిది ఎకరాలు సీలింగ్ భూమిని జడ్ .రాగంపేట, నీలాద్రి పేట కు చెందిన దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నీలాద్రి పేట లో ఇళ్ల స్థలాల సమస్య పై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లులేని నిరుపేదలు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. అనంతరం ధర్నా నిర్వహించారు.ఈ సమావేశానికి పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు,జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గ పార్టీలు ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని విమర్శించారు. గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో నేటికీ అనేకమంది ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలోనూ, చెరువు గట్ల మీద, రోడ్డు వారన గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామంలో 204 సర్వే నెంబర్ లో సుమారు 8 ఎకరాల సీలింగ్ భూమి నిరుపయోగంగా ఉందని, ఆ భూమిని జడ్. రాగంపేట, నీలాద్రి పేట గ్రామాలకి చెందిన దళిత, ఇతర పేదలకు మూడేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు జాను, శభాష్టియన్, నాగమణి ,ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ నాయకులు దూళ్ళ ఆశీర్వాదం , నందా లక్ష్మి, ఏ .వీరగనిక, రమణ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోనగంటి మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఏ బూషి శ్రీనివాస్ లకు

- ఘన సన్మానం చేసినఉద్యోగస్తుల సంఘం నాయకులు
- మున్నూరు కాపులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలి
- సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్



**జమ్మికుంట జూలై 29 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్. పరిధిలో నిమోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపులు ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్ అన్నారు. మంగళవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ ల ను మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో మున్నూరు కాపులు అందరు ఐక్యం కావాల్సిన అవసరమెంతైన ఉన్నదని రాజకీయంగా,ఆర్థికంగా,అందరం ఎదుగాలని ఉద్యోగులు ఆకాంక్షించారుఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య, ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు మున్నూరు కాపుల ఐక్యత కొరకు పాటు పడతామన్నారు . మున్నూరు కాపుల ను ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారుమున్నూరు కాపులను చైతన్యపరిచి ,రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా కుల బాంధవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కుల ప్రాతిపదికను సంఖ్యాపరంగా మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వారన్నారు. తప్పకుండా మున్నూరుకాపు సోదరులు పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. సన్మానం చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సన్మిత్ర సంక్షేమ సంఘము సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏ బూసి శ్రీనివాస్ విద్యోదయవేల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



# జగన్ అండ్ కో ఏపీలో శవ రాజకీయాలు చేస్తున్నారు ఎంపీ కలిశెట్టి విసుర్లు

**ఢిల్లీ:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో ఏపీలో శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కళలు కంటున్నారని.. వైసీపీ అధికారంలోకి వచ్చేది ఏమి లేదని ఎద్దేవా చేశారు. (మంగళవారం) ఢిల్లీ వేదికగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. రైతులు, ప్రజలు, వ్యాపారుల సంక్షేమ కోసం సీఎం చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉద్ఘాటించారు. అట్టడుగులో ఉన్న ఏపీని ముందు ఉంచాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుబడులు ఏపీకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.వైసీపీ



ప్రభుత్వంతో తాము ఇబ్బందులు పడ్డామని సింగపూర్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారని గుర్తుచేశారు. రైతులు, ప్రజలు, వ్యాపారుల సంక్షేమ కోసం సీఎం చంద్రబాబు కష్టపడుతున్నారని ఉద్ఘాటించారు. అట్టడుగులో ఉన్న ఏపీని ముందు ఉంచాలని తెలుగుదేశం విజయనగరం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని.. సీఎంకు ఓ ఇమేజ్ ఉందని చెప్పుకొచ్చారు. జగన్ పాలనలో వ్యవసాయంతో పాటు అన్ని రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గత వైసీపీ పాలనలో వ్యవసాయం ఎంత నిర్లక్ష్యానికి గురైందనేది చెప్పారని అన్నారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న తీరును చూసి ఒక ఆంధ్రుడిగా గర్వపడుతున్నానని ఉద్ఘాటించారు. ఏపీని సీఎం చంద్రబాబు అగ్రస్థానంలో నిలుపుతారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆకాక్షించారు.

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద ప్రవాహం ఏడు గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం:** శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి ప్రస్తుతం 2,68,785 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నది. జూరాల జలాశయం పంప్‌హౌస్‌ల నుంచి 27,395 క్యూసెక్కులు, జూరాల స్పిల్‌వే నుంచి 1,19,064 క్యూసెక్కుల వరద వస్తుందని అధికారులు తెలిపారు. అలాగే సుంకేవుల జలాశయం నుంచి 1,22,326 క్యూసెక్కుల వరద నీరు వస్తుందని పేర్కొన్నారు. పరివాహక ప్రాంతాల నుంచి మొత్తంగా 2,89,670 క్యూసెక్కుల వరద వస్తుందని పేర్కొన్నారు. కుడి, ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని చెప్పారు.విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్ వైపుగా 65,712 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని తెలిపారు. కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 30,397 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 35,315 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని పేర్కొన్నారు. అలాగే స్పిల్‌వే గేట్ల ద్వారా 1,90,099 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.90 అడుగుల మేర నీరున్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 269.750 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 269.125 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు వివరించారు.

# భక్తులతో మర్యాదగా నడుచుకోండి శ్రీశైలం జీపు, ఆటో డ్రైవర్లకు సీఐ కీలక సూచనలు

**శ్రీశైలం, జూలై 29:** శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులతో మర్యాదగా నడుచుకోవాలని సీఐ ప్రసాదరావు సూచించారు. యాత్రికుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయకూడదన్నారు. శ్రీశైలంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని జీప్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, యజమానులు సీఐ జి.ప్రసాదరావు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. డ్రైవర్ల దగ్గర వాహనాల డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, కాలుష్య ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. యాత్రికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. ఓవర్ స్పీడ్ ఎక్కించరాదని.. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని హెచ్చరించారు.



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. యాత్రికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహన బీమా ప్రాముఖ్యతను సీఐ ప్రసాదరావు వివరించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉన్న వాహనదారులకు పోలీస్ నంబర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు, యజమానుల డేటా బేస్ మెయింటైన్ చేస్తామని పేర్కొన్నారు.శ్రీశైల ఆలయ ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జ్యోతిర్లింగం, శక్తిపీఠంగా ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం క్షేత్రానికి దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని తెలిపారు. వారితో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అసత్యాలను ఎవరైనా సోషల్‌మీడియాలో ప్రచారం తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా దేవస్థానం పరంగా క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# డెబిట్ కార్డు తరహాలో డిజిటల్ రేషన్ కార్డులు ఆగస్టు 25 నుంచి పంపిణీ చేస్తామన్న ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి :**ఏపీలో కొత్త రేషన్ కార్డులపై ఆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 31 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌లతో డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు.కొత్త రేషన్‌కార్డులపై రాజకీయ నేతల ఫొటోలు ఉండవని నాదెండ్ల మనోహర్ తెలిపారు. డెబిట్ కార్డు తరహాలో ఈ కార్డులు ఉంటాయని పేర్కొన్నారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా



అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. 25 నుంచి 30వ తేదీ వరకు వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అవసరం లేదని స్పష్టం చేశారు.

# రెడ్‌బుక్ తరహాలో వైసీపీ యాప్ వాళ్లందరికీ సినిమా చూపిస్తానని వైఎస్ జగన్ వార్నింగ్

**అమరావతి :** ఏపీ రాజకీయాల్లో రెడ్‌బుక్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేశ్ తీసుకొచ్చిన ఈ రెడ్‌బుక్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంచలనంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోందని ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ కూడా రెడ్‌బుక్‌కు అడ్వాన్స్‌డ్‌గా డిజిటల్ ఉద్యమానికి సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం, కూటమి నాయకుల అండ కారణంగా ఏ అన్యాయం జరిగినా నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేసేందుకు ఒక యాప్ తెచ్చేందుకు సిద్ధమైంది. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యా లయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు సమావేశమైన వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్.. ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. త్వరలోనే ఒక యాప్ తీసుకొస్తున్నామని.. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగితే వెంటనే ఆ యాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఏపీలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇదే సంప్రదాయం కొనసాగితే టీడీపీ లో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు జగన్ సమావేశమయ్యారు. ఈ



సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మిథున్ రెడ్డి అరెస్టు బాధాకరమని అన్నారు. తమ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వేధింపులపై ఫిర్యాదుల కోసం పార్టీ తరఫున త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.ఫలానా వ్యక్తి, ఫలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని ఆ యాప్‌లో ఫిర్యాదు చేసి, ఆధారాలు అప్‌లోడ్ చేస్తే సరిపోతుందని జగన్ తెలిపారు. ఆ ఫిర్యాదులన్నీ ఆటోమేటిగ్గా తమ డిజిటల్ సర్వర్లలోకి వచ్చేస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులకు సంబంధించిన వీడియోలు, పత్రాలు పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జగన్ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని అన్నారు. చంద్రబాబు ఏదైతే విత్తారో అదే చెట్టవుతుందని చెప్పారు.పార్టీ నిర్మాణ పీఏసీ సభ్యులంతా భాగస్వాములు కావాలని వైఎస్ జగన్ కోరారు. పీఏసీ సభ్యులంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలని తెలిపారు. అంతర్గతంగా ఉన్న చిన్న విభేదాలను రూపుమాపి అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. పార్టీ కోసం కష్టపడేది ఎవరన్నదే ఇప్పుడే బయటకొస్తుందన్నారు. పార్టీలో మంచి గుర్తింపు పొందేందుకు ఇదే మంచి అవకాశమని పేర్కొన్నారు. కార్యకర్తల విషయంలో గతంలో మాదిరిగా ఉండదని.. ఈసారి పెద్దపీట వేస్తామని తెలిపారు.

# పదో తరగతి విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచారం గర్భం రావడంతో వెలుగులోకి

**కోనసీమ జిల్లా :**విద్యాబుద్ధులు చెప్పాల్సిన గురువే పక్కదారి పట్టాడు. కన్నబిడ్డల్లా చూడాల్సిన స్టూడెంట్‌పైనే కన్నేశాడు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని బెదిరించి పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా మాచవరంలో ఈ దారుణం జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరం గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో



ఓ విద్యార్థిని పదో తరగతి చదువుతోంది. అదే పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజ్ ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం ఒంటరిగా ఉన్న బాలికపై ప్రిన్సిపాల్ అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయపడిపోయిన బాలిక ఎవరికీ చెప్పలేదు. ఇదే అదునుగా భావించిన ప్రిన్సిపాల్ పలుమార్లు అఘాయిత్యానికి ఒడిగట్టాడు.మూడు నెలలుగా బాలికకు పీరియడ్స్ రావడం లేదని తల్లిదండ్రులు తాజాగా ఆస్పత్రిలో చూపించారు. దీంతో పరీక్ష చేసిన వైద్యులు బాలిక గర్భవతి అని నిర్ధారించారు. కంగారుపడిపోయిన తల్లిదండ్రులు ఏమైందని బాలికను నిలదీయడంతో ప్రిన్సిపాల్ జయరాజ్ చేసిన దారుణాన్ని బయటపెట్టింది. ఈ క్రమంలో రాయవరం పోలీస్‌స్టేషన్‌లో బాలిక, ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రిన్సిపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

అమరావతి: ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేషసింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. వరుస భేటీలతో మంత్రి లోకేష్ (మంగళవారం జులై 29) బిజీ బిజీగా ఉన్నారు. క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హోటల్‌లో సమావేశం అయ్యారు. ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల్లో క్యారియర్ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆకాక్షించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరుణ్ భాటియా పేర్కొన్నారు.ఏపీలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్‌సింగపూర్‌లో ఎస్టీ టెలిమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్టీ టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల




కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ వెల్లడించారు.గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించాలి: మంత్రి నారా లోకేష్సింగపూర్ పర్యటనలో మూడో రోజు గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎంఓయూలు చేసుకున్న ప్రాజెక్టులతో పాటు ఏపీ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని డ్రూ బ్రైన్స్ వెల్లడించారు.ఏపీలో మురాతా ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్‌సింగపూర్ మంత్రి నారా లోకేష్‌సింగపూర్‌లో ఎస్టీపర్యటనలో భాగంగా మురాతా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ హిరోయికి నివాతో మంత్రి నారా లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీలో మురాతా ఎలక్ట్రానిక్స్ అధునాతన ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేష్ కోరారు. ఏపీలో ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ ద్వారా ప్రత్యేక క్లస్టర్లలో సంబంధిత యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని, అడ్వాన్స్‌డ్ ఏరోస్పేస్ పరికరాల తయారీకి మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ సూచించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామనిమురాతాఎండీ తెలిపారు.

# ఏనుగుల గుంపు కదలికలపై వాట్సాప్ ద్వారా హెచ్చరికలు పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్

**అమరావతి:** చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు



వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డీఎఫ్ఓ. కార్యాలయాలు, పీసీసీఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# జగన్ నెల్లూరు పర్యటనకి పోలీసుల ఆంక్షలు

నెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో ఈ నెల(జులై 31 గురువారం) పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనపై నెల్లూరు జిల్లా పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా జగన్ పర్యటనపై నెల్లూరు ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్ (మంగళవారం జులై 29) మాట్లాడారు. జగన్ పర్యటన కోసం జన సమీకరణ చేయలేదని వైసీపీ నేతలు చెప్పారని.. హెలిప్యాడ్ వద్ద పది మందికే అనుమతి ఇచ్చామనిజైలు వద్ద ముగ్గురికి మాత్రమే అనుమతి ఉందని స్పష్టం చేశారు.జైలు వద్ద పబ్లిక్‌కి అనుమతి లేదని.. నిబంధనలు బ్రేక్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్.జగన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ ఇస్తున్నామని..

# టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది

### 2-2తో సిరీస్ ను సమం చేస్తాం
### ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా.. లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్లు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు. గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్తానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్తానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్తానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్తానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..



క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు. ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు. తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు %-% స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది. అరవింద్ మోహన్ 60 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో అజేయంగా 67 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ విజయం ఫిన్‌లాండ్‌కు 2-1 తేడాతో సిరీస్‌ను అందించింది. 39 ఏళ్ల మహేష్ తాంబే 2021లో ఫిన్‌లాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు.

# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా



రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి. ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు. 2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

# ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం



### సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978-79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం

జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు. దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి



వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్‌యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్‌బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది, ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు 41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు 29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం.

# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది.






# సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# వార్నర్‌కు బాహుబలి కిరీటం




డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷-టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరిటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో పొంగిపోయిన

# బాలీవుడ్ నటి కంగన రనౌత్

### 'ఎమర్జెన్సీ'లో నటించిన కంగనను స్ట్రాంగర్ నటిగా పేర్కొన్న పవన్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన తాజా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. సాధారణంగా ప్రమోషన్లకు దూరంగా ఉండే పవన్, రాజకీయాల్లోకి వచ్చాక విడుదలైన తొలి సినిమా కావడంతో తన వ్యూహాన్ని మార్చుకున్నారు. 'హాటర్‌ఫ్లై' యూట్యూబ్ చానల్‌లో జరిగిన రాపిడ్ ఫైర్ రౌండ్‌లో పవన్ తన ఆదర్శ సహనటిగా ప్రియాంక చోప్రా లేదా కరీనా కపూర్‌ల కంటే బాలీవుడ్ క్వీన్ కంగన రనౌత్‌ను ఎంచుకున్నారు. ఈ ఎంపికపై మండీ ఎంపీ కంగన రనౌత్ స్పందిస్తూ పవన్ తనను 'స్ట్రాంగర్' నటిగా పేర్కొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.





# మత్స్య కన్యగా ఫరియా అబ్దుల్లా..

## చీరలో చిలిపితనం!

టాలీవుడ్‌కి జాతిరత్నాలు వంటి బ్లాక్‌బస్టర్ మూవీ ద్వారా పరిచయమైన ఫరియా అబ్దుల్లా, మొదటి సినిమా నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందర్నీ ఆకట్టుకుంది. కేవలం హాస్య భరిత పాత్రలకే కాదు, ఫ్యాషన్, గ్లామర్ విభాగాల్లోనూ ఆమె తనదైన స్టయిల్‌తో చూపిస్తోంది. తాజాగా ఫరియా షేర్ చేసిన చీరలోని గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ట్రాన్స్‌పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. "మత్స్యకన్య వైబ్స్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కు తగ్గట్టే, ఆమె ఈ లుక్‌లో ఒక అందమైన జలకన్యలా మెరిసిపోతోంది. చీరతోపాటు స్లీవ్‌లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్‌ని మరింత హైలైట్ చేశాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన పోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. ఫరియా అబ్దుల్లా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్, మరియు కమెడియన్ టైమింగ్ కారణంగా ప్రేక్షకుల్లో ఓ స్థిరమైన క్రేజ్‌ను నిలుపుకుంటోంది. ఇటీవల కొన్ని ఓటీటీ ప్రాజెక్టుల్లోనూ కనిపించిన ఫరియా, కథల ఎంపికలో తనదైన దృష్టిని చూపుతోంది. ఫరియా కెరీర్‌కి ఈ ఫోటోషూట్స్ ఓ వెరైటీ అడ్డా లాగా మారుతున్నాయి. గ్లామరస్ లుక్స్‌తో పాటు ట్రెడిషనల్ డ్రెస్‌లలోనూ ఆమె కనిపిస్తూ, తనలోని గ్లామర్‌కి కొత్తగా నిర్వచనం ఇస్తోంది. ఒక క్రేజీ సీక్వెల్ లో నటిస్తుందన్న వార్తలు ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తున్నాయి. దానికి తోడు ఈ లుక్‌తో ఆమె ట్రెండ్ సెట్ చేయడం ఫ్యాషన్ వర్గాల్లో హైలైట్ అవుతోంది. చూస్తుంటే త్వరలోనే ఈ మత్స్యకన్య ముందు మరిన్ని అవకాశాలు క్యూ కట్టడం ఖాయమే.



# విజయవాడ వేదికగా 10న వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷-లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు- తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు- బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట. అదే జరిగితే వార్ 2 ఈవెంట్ హిస్టారీ క్రియేట్ చేయడం ఖాయం.

# మహావతార్ నరసింహ అద్భుతం

### చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్




ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.

# 'రాజాసాబ్' నుంచి సంజయ్ దత్ లుక్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాజాసాబ్'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే గ్లింప్స్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా, ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ లుక్ ఒకటి తాజాగా విడుదల చేశారు. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'రాజాసాబ్' నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై హైప్ క్రియేట్ చేసేలా ఉంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజయ్ దత్ పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చూస్తుంటే అర్థమవుతోంది. కాగా, ఈ మూవీలో డార్లింగ్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

